18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com





అనంతపురం | శ్రీ సత్యసాయి

ఆదివారం | 27 అక్టోబర్ 2024 | పేజీలు 16

ఆస్పత్రులు తప్పనిసరిగా

# రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి




**అనంతపురం మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం ఆస్పత్రులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాల్లో శనివారం వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2002 , రూల్స్ 2007 జిల్లా స్థాయి సలహా కమిటీ , జిల్లా రిజిస్టరింగ్ అథారిటీ కమిటీ సంయుక్త సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో ప్రతి ఆసుపత్రి నిర్వాహకులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం వైద్య ఆరోగ్య శాఖలో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించాలని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆ విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదే విధంగా జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ ఆసుపత్రుల

మిగతా 2లో




## నాయనపల్లి క్రాస్ వద్ద

# ఘోర రోడ్డు ప్రమాదం

### లారీని ఢీకొన్న కారు.. ప్రమాదంలో ఆరుగురు మృతి

### తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ





**శింగనమల,మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. శింగనమల మండల నాయనపల్లి క్రాస్ వద్ద కారు లారీ ఢీకొన్న సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. శింగనమల పోలీసులు, ప్రత్యక్షసాక్షుల వివరాల మేరకు తాడిపత్రిలోని ప్రముఖ స్కూల్‌లో విద్యార్థులకు శ్రీకృష్ణుడుకి సంబంధించి ఉపదేశం చేశారు.

03

## రోడ్డు ప్రమాద ఘటనపై

### ఎమ్మెల్యే పరిటాల సునీత దిగ్భ్రాంతి

### చిన్న వయసులోనే ఇలా ఆరుగురు చనిపోవడం చాలా బాధాకరం

- ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహాలను పరిశీలించిన ఎమ్మెల్యే సునీత
- వ్యక్తిగతంగా లక్ష రూపాయలు సహాయం అందించిన సునీత
- ప్రభుత్వం తరఫున వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

శింగనమల మండలం, నాయనపల్లి క్రాస్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదంపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కారును లారీ ఢీకొన్న సంఘటనలో ఆరు మంది మృతి చెందడం తీవ్రంగా కలచి వేసిందని ఆమె అన్నారు. విషయం తెలుసుకున్న వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతదేహాలను పరిశీలించి, కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న మృతుల కుటుంబ సభ్యులను ఆమె ఓదార్చారు. వ్యక్తిగతంగా తన వంతు సహాయంగా లక్ష రూపాయలు అందజేశారు. పోస్టుమార్టం పూర్తి కావడానికి ఆదివారం మధ్యాహ్నం అవుతుందని వైద్యులు చెప్పగా..

మిగతా 03



నిరుపేదలకు

# నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

### ఎన్టీఆర్ వైద్య సేవలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**హిందూపురం మేజర్ న్యూస్:** నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, హిందూపురం జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్, ఆర్ఎంఓలు ప్రధాన ఆసుపత్రిలోని ప్రతి వార్డును, ప్రతిరోజు విడతల వారీగా తిరుగుతూ పరిశీలించాలి అని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పేర్కొన్నారు. హిందూపురంలోని జిల్లా ప్రధాన ఆసుపత్రి నందు శనివారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఓ తిపేంద్ర నాయక్, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ లింగన్న, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, ఆర్ఎంఓ డేవిడ్, కమిటీ మెంబర్లు విద్యాసాగర్, శ్రీదేవి, లక్ష్మి నరసింహ, ఎన్టీఆర్ వైద్య సేవ ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి, పెనుగొండ ఆర్డిఓ ఆనంద కుమార్ తదితరులు

మిగతా 2లో



మాజీ మేయర్ స్వరూపకు

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి..

### ఘనంగా మాజీ మేయర్ పుట్టినరోజు వేడుకలు..

**పెద్ద సంఖ్యలో తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు..**

**అనంతపురం మేజర్ న్యూస్ :** నగర మాజీ మేయర్ మదమంచి స్వరూప జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ శనివారం అరవిందనగర్ లోని మాజీ మేయర్ నివాసంలో ఆమెను కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్

02

## పార్టీ ఉంటేనే.. మనం ఉన్నాం..

# అది మర్చిపోవద్దు

### సభ్యత్వ నమోదు చేయించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలి

- ఎన్నికల్లో ఓటరు నమోదు తరహాలో ఈ కార్యక్రమాన్ని తీసుకోవాలి
- సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- కార్యకర్తలకు కష్టాల్లో అండగా ఉండేది.. తెలుగుదేశం పార్టీ మాత్రమే

**అనంతపురం, మేజర్ న్యూస్ :**



మనం ఉన్నామని.. నేను ఎమ్మెల్యేగా గెలిచినా.. మీకు గ్రామాల్లో నాయకులుగా గుర్తింపు ఉన్నా.. అది పార్టీ వలనేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయం లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శ్రీసత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప, కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. పార్టీ ముఖ్యనాయకులతో పాటు ఎమ్మెల్యే పరిటాల సునీత, పార్టీ జిల్లా అధ్యక్షులు అంజనప్ప సభ్యత్వ నమోదు రెన్యూవల్ చేసుకున్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ గత ఏడాది నియోజకవర్గంలో 38 వేల మందితో పార్టీ సభ్యత్వ నమోదు చేయించామని.. ఆ రోజే మన గెలుపు ఖాయమైందన్నారు.

మిగతా 03



## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ, భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణాధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి, ప్రత్యేక పల్లకిలో కొలువు దీర్చారు. ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు

మిగతా 02

## సచివాలయానికి దారి లేక ఇబ్బందులు పడుతున్న కల్యం గ్రామస్తులు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని కాల్యం గ్రామానికి చెందిన సచివాలయానికి దారి లేక ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు. దీంతో వర్షాలు రావడం తో అడిగేస్తే చిత్తడి చిత్తడిగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సచివాలయానికి ప్రధాన రహదారికి దగ్గరలో ఉండడంతో ఎటువైపు వెళ్ళాలో సచివాలనికి దిక్కుతోచని పరిస్థితుల్లో గ్రామస్తులు ఉన్నారు. సచివాలయం కి వెళ్లాలంటే చుట్టూ తిరగాల్సిం దేనని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని సచివాలయానికి దారి వేసి పరమత్తులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అరవకూరులో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**వేడుకల్లో పాల్గొన్న వాల్మీకి సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా నరేష్**



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండలం అరవకూరు గ్రామంలో వాల్మీకి జయంతి సందర్భంగా అనంతపురం జిల్లా వాల్మీకి సేవా ఉపాధ్య క్షులు పుట్టా నరేష్ ఆధ్వర్యంలో ఘనం గా వేడుకలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా అరవకూరు గ్రామంలో భారీ ఎత్తున వాల్మీకి సోదరులు పాల్గొని వాల్మీకి విగ్రహ పటాన్ని ఊరేగింపుగా తిరిగి వాల్మీకుల ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాల్మీకి ఉపాధ్యక్షుడు పుట్ట నరేష్, అరవకూరు సర్పంచ్ కురుగుంట ప్రసాద్, వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

## గంజాయి ముఠా అరెస్ట్

**243 గ్రాముల గంజాయి స్వాధీనం**



తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి పట్టణంలో గంజాయి విక్రయిస్తున్న నలుగురు ముఠాలను పట్టణ పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల మేరకు పట్టణ పరిధిలోని నందలపాడు ఫ్లైఓవ ర్ బ్రిడ్జి దగ్గర నలుగురు వ్యక్తులు గంజాయి అమ్ముతున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో తనిఖీలు చేపట్టారు. తనిఖీలో భాగంగా నలుగురు గంజాయి విక్రయిదారులను అదుపులోకి తీసుకొని వారి వద్దనుండి 243 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ శివ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి చెంగల్రాయుడు, వీఆర్వో పాల్గొన్నారు.

## మాజీ మేయర్ స్వరూపకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి..

▸▸ మొదటి పేజీ తరువాయి

చేయించారు. ఆయనతో పాటు పెద్దసంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆమెను కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాండ్ల కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ విశాలాక్షి, వడ్డెర కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ దేవెళ్ళ మురళి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఆదినారాయణ, టీడీపీ నాయకులు సరిపూటి రమణ, కృష్ణకుమార్, మున్వర్, నారాయణ స్వామి యాదవ్, లక్ష్మి నారాయణ, సుధాకర్ నాయుడు, డబ్బర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## శింగనమల రోడ్డు ప్రమాదం చాలా బాధాకరం.

**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే రాజు**



మడకశిర మేజర్ న్యూస్ : శింగనమల మండలం నాయనపల్లి క్రాస్ వద్ద కారు లారీ ఢీకొన్న సంఘటనలో ఇస్కాన్ కు చెందిన ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందడం చాలా బాధకరమని స్థానిక శాసనసభ్యులు రాజు తెలిపారు. దైవ బోధనకు వెళ్ళి తిరిగి వస్తుండగా ఈ రోడ్డు ప్రమాదం జరగడం చాలా బాధకరమన్నారు. వారి మృతిపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి పవిత్రమైన ఆత్మలకు శాంతి చేకూర్చాలని ఆ శ్రీకృష్ణ పరమాత్ముడిని వేడుకున్నారు. మృతుల బంధువులకు తమ ప్రగాఢ సానుభూతిని ఆయన వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు దేవుడు మనో ధైర్యాన్ని నింపాలని ఎమ్మెల్యే రాజు కోరుకున్నారు.

# ఆంధ్రలోనే అనంత ఫస్ట్..

**క్యాట్ మొదటి రౌండ్ ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి..**

**శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సెప్టెంబర్ నెలలో నిర్వహించిన క్యాట్ మొదటి లెవెల్ పరీక్ష ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థులు విజయదుందుబి మోగించి ఆంధ్ర లోనే అనంతను ప్రథమ స్థానంలో నిలిపారని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక కమ్మ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విజయోత్సవ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో నిర్వహించిన క్యాట్ మొదటి రౌండ్ పరీక్షలకు ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థల నుంచి 4250 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, అందులోనుండి 40 శాతం అనగా 1700 మంది విద్యార్థులు రెండవ లెవెల్ కు అర్హత సాధించి రాష్ట్రస్థాయిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపారన్నారు. అంకుంఠిత దీక్ష, కృషి, పట్టుదల, నాణ్యమైనటువంటి మెటీరియల్ అందించడం వలన, అత్యంత నైపుణ్యం కలిగినటువంటి ఉపాధ్యాయుల పర్యవేక్షణ మరియు శిక్షణల వలన విద్యార్థులు ఇంతటి ఘన విజయాన్ని సాధించారని, ఈ విజయానికి కారుకులైన విద్యార్థులను వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. శ్రీ చైతన్య విద్యాసంస్థలు విద్యార్థులకు ఆల్ రౌండ్ నైపుణ్యాలను అందిస్తుండడం వలన విద్యార్థులు తమ నైపుణ్యాలను పాఠ్య ప్రణాళికలలోనే కాకుండా ఇలాంటి పోటీ పరీక్షలలో కూడా విజేతలుగా నిలవడానికి ఎంతగానో సహకారం అందిస్తున్నదని తెలియజేశారు. శ్రీ చైతన్య మేనేజ్మెంట్ అందిస్తున్నటువంటి ఇలాంటి అవకాశాలను విద్యార్థులు అద్భుతంగా అందిపుచ్చుకొని తమ విజయానికి బాటలు వేసుకున్నారని తెలియజేశారు. రెండవ లెవెల్ పరీక్షలు డిసెంబర్ నెలలో జరుగుతాయని ఆ పరీక్షలకు అందరి విద్యార్థులు మరింత ఏకాగ్రతతో సాధన చేసి, అక్కడ కూడా మంచి విజయాలను అందుకొని అత్యున్నతమైన క్యాష్ ప్రైజులు, వివిధ రకాల బహుమతులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ విశ్వనాథ్, సమీనా ఖాన్, తబస్సుమ్, వెంకటేష్, సతీష్, మురళి, పర్వీన్ భాను, నేత్రావతి, శాంత, శ్రీదేవి, కరీం, కోఆర్డినేటర్స్ రాధాకృష్ణ, తిరుమలేశు, నాగభూషణం, ఇర్షాద్, ఆ బ్రాంచుల డీన్ లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరి ఉత్పత్తి క్షేత్రాన్ని పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రం నందు గల వ్యవసాయ విత్తన ఉత్పత్తి కేంద్రాన్ని శనివారం జిల్లా పిడిడి జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ నందు ఎస్.ఎస్.ఎం ఫారంలో 65.5 ఎకరాలలో బీపీటీ రకం 520 ఏ మరియు ఏడు ఎకరాల్లో బీపీటీ రకము 28 ఏ6 బ్రీడర్ సీడ్ రకమును సాగు చేశారని తెలిపారు. ఇఫ్కో కంపెనీ ఆధ్వర్యంలో నానో డీఏపీ వాడకాన్ని ప్రయోగాత్మకంగా ఈసారి చేస్తున్నామన్నారు. కోరమండల్ కంపెనీ ఆధ్వర్యంలో చేపడుతున్నామని తెలిపారు. రికార్డులు పంట సస్రక్షణ దిగడం గూర్చి అడుగు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ లక్ష్మీనారాయణ నాయక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ

▸▸ మొదటి పేజీ తరువాయి

జరిపి తదుపరి సతీ సమేత శ్రీవారిని బాజా భజంత్రీల నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షణలు నిర్వహించారు. నరసింహ స్వామివారికి ప్రాకారోత్సవం నిర్వహించి తదనంతరం ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖ మంటపములో కొలువు దీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం పెద్ద ఎత్తున ఆలయానికి వచ్చిన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండు రావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్ ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర, భక్తులు పాల్గొన్నారు.

## ఆస్పత్రులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

అసోసియేషన్స్ అప్నా, ఐయంఏ డాక్టర్స్ జిల్లాలోని కొన్ని గ్రామాలను దత్తకు తీసుకోవాలని, స్త్రీలకు మరియు చిన్న పిల్లలకు వైద్య సేవలు అవసరమైన గ్రామాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు గుర్తించిన ఆయా గ్రామాల లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కమిటీకి సంబంధించి ఒక వాట్సప్ గ్రూపును తయారు చేయాలని, దానిలో కమిటీ సభ్యులు సూచనలు, సలహాలు ఒకరికి ఒకరు చర్చించుకుని జిల్లాను ఆరోగ్యవంతమైన జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని, అన్ని ఆసుపత్రి నందు డిస్ప్లే బోర్డులు ఉంచాలని, అందులో సమయము, డాక్టర్ చదివిన సర్టిఫికెట్లు వివరాలు, ఎన్ని రూమ్స్, బెడ్స్, వాష్ రూమ్స్ ఆసుపత్రికి సంబంధించిన తదితర అంశాలను ఉండేలా చూడాలన్నారు. అలాగే జిల్లాలోని 528 ఆస్పత్రులకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేయు విధంగా ఎక్స్ ఎల్ షిట్ నందు నమోదు చేయాలన్నారు. అలాగే ప్రభుత్వ వైద్యులు, ప్రవేట్ వైద్యులు మరియు ఇతర వైద్య సిబ్బంది సమిష్టిగా కృషిచేసి జిల్లాలోని ప్రజల ఆరోగ్యానికి భరోసాగా నిలవాలని, మెరుగయిన వైద్య సేవలు అందించాలని, మరి ముఖ్యంగా మహిళలు, శిశువులకు సంబంధించి వైద్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే విధంగా చూసి అనంతపురం జిల్లాను ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాలని ఆ విధంగా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈబి దేవి, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ మురలీకృష్ణ, అప్నా ప్రెసిడెంట్ డాక్టర్ విజయకుమార్, డాక్టర్ తామస్ రెడ్డి, డాక్టర్ శ్రీనాథ్ ఆర్ డి టి హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవి ప్రసాద్ రావు, లీగల్ అడ్వైజర్స్ రామ్ కుమార్, కన్స్యూమర్ ఫోరం కృష్ణమూర్తి, ఎన్జీవో భానుజా, జిల్లా సమైక్య అధ్యక్షులు షాకుంభి, ఉపాధ్యక్షులు రాధమ్మ, వైద్య శాఖ డెమో త్యాగరాజు, ఆరోగ్య విద్య అధికారి గంగాధర్, ఆరోగ్య బోధకులు వేణు, విజయ్ కుమార్,వెంకటేష్, శ్రీకాంత్ మొదలగు వారు పాల్గొన్నారు



## నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రి లో అనేక అభివృద్ధికి కార్యక్రమాలను ఆమోదించడం జరిగిందని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. శిశు మరణాలు,మాతృ మరణాలు మెరుగైన వైద్య సేవలు అందించి, శిశు మాతృ మరణాలు తగ్గించే విధంగా వైద్య సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. ఓపి ఐపి సేవలు మెరుగుపరచాలని తెలిపారు. నూతన భవనాన్ని 2025 సంవత్సరం మార్చి నెల నాటికి పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ కూడా ఆసుపత్రి అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందించి అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలపడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధికి ఈరోజు సమీక్ష సమావేశంలో పలు పనులకు ఆమోదం లభించడం జరిగింది తెలిపారు. పలువురు పాత్రికేయులు ఆస్పత్రిలో ఉన్న పలు లోటుపాట్లను, వైద్య సిబ్బంది నిర్లక్ష్య ధోరణిని, పలు వార్డులలో రోగులకు సరైన చికిత్స అందించడం లేదంటూ, గతంలో జరిగిన శిశు మరణాలను కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి లోటుపాట్లను వెంటనే సరిచేయాలని, పునరావృత్తం కాకుండా చూడాలని సూపరిడెంట్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలోని వివిధ శాఖల సిబ్బంది, హెడ్ నర్సులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు చేయించాలి

**టీడీపీ సభ్యత్వ రుసుము రూ.100లు చెల్లిస్తే రూ.5లక్షలు ఇన్సూరెన్స్ చెల్లించే అవకాశం : ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు**



శెట్టూరు, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సభ్యత్వ నమోదు పై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచించారు. వారం రోజులపాటు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక పండుగలా నిర్వహించాలి. రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచేలా నాయకులు, కార్యకర్తలు కష్టపడి సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. అదేవిధంగా రూ.100 సభ్యత్వ నమోదు రుసుముతో రూ.5లక్షల ఇన్సూరెన్స్ ఉంటుందని, కార్యకర్తల కుటుంబాలకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. దేశంలో ఏ పార్టీ తీసుకొని నిర్ణయాన్ని ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు బాబు నాయుడు కార్యకర్తల సంక్షేమం కోసం మంచి ఆలోచన చేశారు. కావున నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లోనే ఉండి సభ్యత్వ నమోదు పై దృష్టి పెట్టాలన్నారు.

## నాయనపల్లి క్రాస్ వద్ద
# ఘోర రోడ్డు ప్రమాదం

▸▸ మొదటి పేజీ తరువాయి

అనంతరం అనంతపురం నగరంలోని ఇస్కాన్ కు తిరిగి వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది.కారు టైరు పగిలి లారీని ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న 6 మంది అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. మృతులంతా అనంతపురం ఇస్కాన్ కి చెందిన సంతోష్, షణ్ముఖ, శ్రీధర్ గోపీనాథ్‌దాస్,ప్రసన్న, వెంకీ, ప్రణవ్‌గా గుర్తించారు. మృతదేహా లను పోస్టుమార్టమ్ నిమిత్తం అనంతపురం సర్వజన ఆసుపత్రికి తరలించి నట్లు శింగనమల సిఐ కౌలుట్లయ్య,ఎస్సై శరత్ చంద్ర తెలియజేశారు.

**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే..** శింగనమల మండలం నాయనపల్లి క్రాస్ వద్ద కారు లారీ ఢీకొన్న సంఘటనలో ఇస్కాన్ కు చెందిన ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందడం చాలా బాధకరమని శింగనమల ఎమ్మెల్యే బం డారు శ్రావణిశ్రీ తెలియజేశారు.వారి మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి పవిత్రమైన ఆత్మలకు శాంతి చేకూర్చాలని ఆశ్రీకృష్ణ పరమాత్ముడిని వేడుకుంటున్నట్లు తెలియ జేశారు.మృతుల బంధువులకు ఎమ్మెల్యే శ్రావణి ఫోన్ చేసి తమ ప్రగాఢసానుభూతినీ వ్యక్తం చేశారు.వారి కుటుంబ సభ్యులకు దేవుడు మనో ధైర్యాన్ని అందించాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో జిల్లా వాసులు మృతి చెందడం బాధాకరం
### తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్



**అనంతపురం మేజర్ న్యూస్ :** జిల్లాలోని నాయన పల్లి క్రాస్ వద్ద శనివారం సాయంత్రం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో అనంతపురం నగరానికి చెందిన 6మంది మృత్యువాత పడడం అత్యంత బాధాకరమని అనంత పురం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదం లో మృత్యువాత పడిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్న ఘటనపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ వారికి ఆ దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. రోడ్డు ప్రమాదంలో నగరానికి చెందిన 6 మంది మృత్యువాత పడడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

## రోడ్డు ప్రమాద ఘటనపై ఎమ్మెల్యే పరిటాల సునీత దిగ్భ్రాంతి

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆమె వెంటనే జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ జగదీష్ లతో మాట్లాడారు. దీనిని ప్రత్యేక పరిస్థితిగా పరిగణించి ఇవాళ రాత్రికి పోస్టుమార్టం పూర్తి చేయాలని వారిని కోరారు. అన్ని అంశాలు పరిశీలించిన తర్వాత శనివారం అర్ధరాత్రికి పోస్టుమార్టం పూర్తయ్యేలా వైద్యులను సన్నద్ధం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న వయసులోనే ఇలా దైవచింతనలో ఉంటూ వారు ప్రశాంత జీవితం సాగించేవారు ఇలా హఠాత్తుగా రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరమన్నారు. మృతుల కుటుంబ సభ్యులు ఆవేదనకు అంతేలేకుండా పోయిందన్నారు. ఇందులో నలుగురికి వివాహం కూడా కాలేదని.. మిగిలిన వారు కూడా చిన్న వయసు వారే కావడం మరింత బాధాకరమన్నారు. కచ్చితంగా వీరి కుటుంబాలను ఆదుకునే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిహారం వచ్చేలా చూస్తామని పరిటాల సునీత అన్నారు.

## ట్రూ అప్ చార్జీల భారాన్ని వెంటనే ఉపసంహరించాలి



**కూడేరు, మేజర్ న్యూస్ :** ఎఫ్‌పిపిసిఎ చార్జీల పేరిట ప్రజలపై రూ.6, 072కోట్ల భారాన్ని విధిస్తూ ఎపి విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ నేడిచ్చిన ఉత్తర్వును వెంటనే ఉపసంహరించాలని. శనివారం కూడేరు లోని విద్యుత్ అధికారులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ ఇప్పటికే ధరల పెరుగుదల, మరోవైపున ఉపాధి సన్నగిల్లి ఆదాయాలు తగ్గడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ఇలా విద్యుత్ భారం మోపడం అమానుషమని పేర్కొన్నారు. ఏనాడో వాడిన కరెంటుకు ఏళ్లు గడిచిపోయాక అదనంగా చార్జీలు చెల్లించాలన్న ఈ ఎఫ్‌పిపిసిఎ (ట్రూఅప్) విధానం మోసపూరితమైనదని తెలిపారు. షార్ట్‌టర్మ్ కొనుగోళ్ళ పేరుతో గత ప్రభుత్వం అనుసరించిన తప్పుడు విధానాన్ని ఈ ప్రభుత్వం కొనసాగించడం గర్హనీయమన్నారు. మాట తప్పి ప్రజలపై వేసిన ట్రూఅప్ చార్జీల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. విద్యుత్ చార్జీల పెంపుదలను నిరసించాలని ప్రజలకు సిపిఎం మండల కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకటేశులు, మండల నాయకులు ఎస్ కరీం సాబ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకుల పాఠశాల జిల్లా కోఆర్డినేటర్ (డిసిఓ)తో మర్యాద పూర్వక భేటీ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లా అంబేద్కర్ గురుకుల పాఠశాల జిల్లా కోఆర్డినేటర్ ఉదయశ్రీ తో యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి జయన్న మర్యాద పూర్వక భేటీ అయ్యారు. నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఉదయశ్రీకి శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది గీతాంజలి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాన రహదారుల్లో పరిశుభ్రత చర్యలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రధాన రహదా రుల వెంబడి పేరుకుపోయిన చెత్తా చేదారాన్ని పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ పర్యవేక్షణలో పారిశుద్ధ్యం కార్మికులు తొలగించారు. పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ శనివారం పట్టణంలోని ప్రధాన రహదారుల వెంబడి పారిశు ద్ధ్య మెరుగుకు చర్యలు చేపట్టారు. ఆయన ఆదేశాల మేరకు ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు ప్రధాన రహదారుల వెంబడి పేరుకు పోయిన అపరిశుభ్రతను పంచాయతీ కార్మికులు శుభ్రం చేశారు. పట్టణ నడిబొడ్డున గడియార స్తంభం, గుంతకల్ ప్రధాన రహదారి, అనంతపురం ప్రధాన రహదారికి ఇరువైపులా పేరుకుపోయిన మట్టి కుప్పలు, చెత్త కుప్పలు, ప్లాస్టిక్ వ్యర్థాలను పంచాయతీ కార్మికులు బ్రష్ చీపురుల చేత తొలగించారు. తొలగించిన వ్యర్థాలను డాక్టర్ల చేత బయటి ప్రాంతాలకు తరలించారు. పట్టణంలో వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నట్లు పంచాయితీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ మేస్త్రీలు లేపాక్షి, లక్ష్మీనారాయణ, గణేష్, పంచాయతీ పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ మానస



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని దీపికొండ గ్రామ సచివాలయంలో ప్రస్తుత ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మానస శనివారం సాయంత్రం నాలుగున్నర గంటల సమయంలో అనంతపురంలోని తన నివాసంలో ఆత్మహత్య చేసుకుని మరణించినట్లు సమాచారం. పంచనామా కోసం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## పార్టీ ఉంటేనే.. మనం ఉన్నాం.. అది మర్చిపోవద్దు

▸▸ మొదటి పేజీ తరువాయి



ఈ ఏడాది 80వేల మంది సభ్యత్వ నమోదు తీసుకునేలా చూడాలన్నారు. ఇది కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ ఇన్ ఛార్జిలు, బూత్ కన్వీనర్ల బాధ్యత మాత్రమే కాదని.. ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు చొరవ తీసుకుని సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. మొబైల్ ఫోన్స్, కంప్యూటర్ ద్వారా వాట్సాప్, టెలిగ్రామ్ లింక్ ద్వారా ఆన్లైన్ లో కొత్త సభ్యత్వం తీసుకోవచ్చు, పాత సభ్యత్వం రెన్యూవల్ చేసుకోవచ్చన్నారు. ముందుగా పార్టీ సభ్యత్వం ఎందుకు తీసుకోవా లి.. తీసుకుంటే ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయన్నది వివరించాలన్నారు. లక్ష రూపాయలు చెల్లిస్తే.. శాశ్వత సభ్యత్వం పొందవచ్చనే విషయాన్ని తెలియజేయాలన్నారు. అలాగే వంద రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే.. ఇప్పటివరకు రెండేళ్ల పాటు 2లక్షల వరకు ప్రమాదబీమా సౌకర్యం ఉండేదని.. ఇప్పుడు అదే వంద రూపాయలతో 5లక్షల వరకు ప్రమాదబీమా పొందవచ్చన్నారు. సభ్యులు మరణిస్తే మట్టి ఖర్చులకోసం 10వేలు తక్షణ సహాయం అందించడమే కాకుండా.. కుటుంబ పెద్దకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగినా, మరణించినా, వారి పిల్లల చదువులు, ఉద్యోగాలకోసం ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సహాయం చేస్తారన్నారు. ప్రతి మండలంలో ప్రతిరోజు ఒక్కొక్క గ్రామంలో ఇతర జిల్లాల నుంచి వచ్చిన ఇద్దరు సభ్యులు తో పాటు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో సభ్యత నమోదు ఉంటుందన్నారు. నాయకులు మన పార్టీ సానుభూతిపరుల ఇళ్ల వద్దకు వెళ్లి ఈ కార్యక్రమం నిర్వహించే బాధ్యత తీసుకోవాలన్నారు. 2022-2024సం లో సభ్యత్వం తీసుకొని మరణించిన 10మందికి ఒక్కొక్కరికి 2లక్షలు ప్రకారం వారి కుటుంబ సభ్యుల బ్యాంక్ అకౌంట్ కి జమ చేయబడ్డాయాని తెలుపుచూ, సభ్యత్వం కార్డుల సమస్య కూడా లేకుండా చర్యలు తీసుకుంటామని అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారని సునీత తెలియజేశారు.

## టపాసుల దుకాణాలు పెట్టేందుకు స్థలాన్ని పరిశీలించిన సీఐ వెంకటరమణ

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** దీపావళి పండుగ సందర్భంగా టపాసులు దుకాణాలు పెట్టేందు కు స్థలాన్ని రాయదుర్గం సీఐ వెంకటరమణ పరిశీలించారు. కనేకల్ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానం నందు టపాసుల దుకాణాలు పెట్టేందుకు పర్మిషన్ పొందిన దుకాణాలకు స్థలాన్ని పరిశీలించి మంజూరు చేశారు. ఈ సందర్భంగా సీఐ వెంకటరమణ మాట్లాడుతూ హై స్కూల్ గ్రౌండ్‌లో టపాసులు దుకాణాలు పెట్టేందుకు ప్రధానోపాధ్యాయులతో అనుమతులు తీసుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయ ముచే గుర్తింపు పొందిన దుకాణాలకు స్థలాన్ని చూపించడం జరిగింది అన్నా రు. దుకాణం పెట్టుకున్న వారు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తగా ఇసుక నీళ్లు ఆక్సిజన్ దగ్గరలో పెట్టుకోవాలని సూచించారు. అలాగే టపాసులు దుకాణాలు దగ్గర టపాసులు ఎవరు కాల్చకుండా తగు చర్యలు దుకాణదారులే చూసుకోవాలని వారికి సూచించారు కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆర్ఐ చంద్రశేఖర్, వీఆర్వో పవన్ కుమార్, దుకాణదారులు ఉదయ్ కుమార్, హుజుపా, ఏంకోబన్న శెట్టి తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభం



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండ లంలోని కె ఉబిచెర్ల గ్రామం లో శనివారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ ప్రారంభించారు. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అదేశాల మేరకు అయన సోదరుడు గుమ్మనూరు నారాయణ టీడీపీ సభ్యత్వం నమోదు కార్యాక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణ మాట్లా డుతూ టిడిపి సభ్యత్వం నమోదు చేసుకోవడం ఏంతో ఉపయోగం అన్నారు. సభ్యత్వం కల్గిన కార్యకర్తలు జీవితభీమాతో పాటు అనేక ఉపయోగాలు పోందుతారన్నారు. ఈ అవకాశం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అయన తెలిపారు. **అర్థిక సహయం :** మండలంలోని ఉబిచేర్ల గ్రామానికి చెందిన పిటిడిపి కార్యకర్తల ప్రమా దంలో గాయపడిన విషయం తెలుసుకున్న గుమ్మనూరు నారాయణ కార్య కర్తకు ఆర్థిక సాయం అందజేశారు. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు అయన సోదరుడు గుమ్మనూరు నారాయణ ప్రమాదంలో గాయపడిన టిడిపి కార్యకర్తకు రూ.10వేలు అర్థిక సాయం అందజేశారు. టిడిపి పార్టీ నాయకులకు కార్యకర్తలు గుమ్మనూరు కుటుంబ ఎల్లప్పుడూ అండగా ఉంటామని బరోస ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అద్యక్షులు యంకే చౌదరి, మండల కన్వీనర్ బర్థివలి, టీడీపీ నాయకులు చికెన్ శీనా, ప్రతాప్, రమేష్, రామచంద్రతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 28న గుంతకల్లులో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"

- రెవెన్యూ డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం మేజర్ న్యూస్:** ఈనెల 28వ తేదీన గుంతకల్లులో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. గుంతకల్లు రెవెన్యూ డివిజన్ కు సంబంధించి గుంతకల్లు ఆర్డీవో కార్యాలయంలో ఈనెల 28వ తేదీన సోమవారం ఉదయం 9 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరుగుతుందన్నారు. గుంతకల్లు రెవెన్యూ డివిజన్ ప్రజలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అలాగే అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్వితీయ స్థాయి అధికారులు పాల్గొంటారన్నారు.

## కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయం : ఎమ్మెల్యే అమిలినేని




**శెట్టూరు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాజకీయాల కోసమే కాకుండా కార్యకర్తల సంక్షేమం కోసం పనిచేస్తుందని అందులో భాగంగానే దేశంలో ఎక్కడా ఏ రాజకీయ పార్టీ తీసుకోలేని నిర్ణయంతో కష్టపడిన కార్యకర్త కుటుంబాలను ఆదుకోవడం కోసం రూ.100లతో సభ్యత్వం చేసుకోవాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. శనివారం శెట్టూరు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ ప్రతి టీడీపీ కార్యకర్త విధిగా 100 రూపాయలతో కట్టి సభ్యత్వం నమోదు చేసుకుంటే 5 లక్షల రూపాయల భీమా వర్తిస్తుందని, అలాగే మట్టి ఖర్చులకు 10 వేల రూపాయలు తెలుగుదేశం పార్టీ ఇచ్చేలా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ముందు చూపుతో ఆలోచించి ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం హర్షించదగిన విషయమన్నారు.

## తాడిపత్రి పట్టణాభివృద్ధిపై ఆలోచించండి

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణాభివృద్ధిపై ఆలోచించాలని మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్,సెల్ పాయింట్ సేల్స్, మోటార్ రివైండింగ్, మోటార్ విక్రయదారులతో శనివారం మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశాలు ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ మున్సిపాలిటీ గతంతో పోల్చుకుంటే చాలా అధ్వాన స్థితిలో తయారయ్యిందన్నారు. పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. నిర్వహించే వ్యాపారాలు ప్రజలకు నాణ్యత లోపం లేకుండా నాన్యతగా అమ్మకాలు నిర్వహించాలన్నారు. షాపు పరిసర ప్రాంతాలు కానీ ఇంటి పరిసర ప్రాంతాలు కానీ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి సహకరించాలని ఆయన అన్నారు.



# ప్రభుత్వానికి సెలవు.. ప్రైవేట్‌లో కొలువు




- ఒకవైపు లక్షల్లో జీతాలు.. మరోవైపు లక్షల్లో సంపాదన
- ఒకవైపు ప్రభుత్వ ఆసుపత్రిలో సెలవులు మరోవైపు ప్రైవేట్ క్లినిక్ లో దర్శనాలు
- నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ వైద్యుడిగా ఉంటూ ప్రైవేట్ క్లినిక్ లు ఏర్పాటు
- ఇదేమిటని ప్రశ్నిస్తే మీకు ఇష్టం వచ్చింది రాసుకోండి చూద్దామంటూ మాటలు
- ఇది గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని ఒక వైద్యుడు నిర్వాకం
- ఇలాంటి వైద్యులపై జిల్లా అధికారుల చర్యలు ఎన్నడూ ?

### అంతా నా ఇష్టం

జయవర్ధన్ రెడ్డి, ప్రభుత్వ వైద్యుడు



నాకు కాలికి గాయం కావడంతో 15 రోజులపాటు సెలవు పెట్టిన మాట వాస్తవమే. సెలవు పై ఉన్నప్పుడు నేను ఏ పనైనా చేసుకుంటా, లక్షలు ఖర్చుపెట్టి ప్రైవేట్ క్లినిక్లను నిర్వహిస్తున్నాం. వాటికి బాడుగలు ఎలా కట్టాలి, మీరు ఏదైనా రాసుకోవాల నుకుంటే రాసుకోండి, నవంబరు ఒకటవ తేదీ నుంచి ప్రభుత్వ ఆసుపత్రిలో విధులకు హాజరవుతా.

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** వైద్యం అంటే ఒక వృత్తిగా కాకుండా మనుషులని బ్రతికించే ఒక మహా శక్తిగా ఎంతో మంది వైద్యులు పనిచేస్తున్నారు. వైద్యో నారాయనో హరి అంటూ వైద్యుడిని సాక్షాత్తు ఆ నారాయణుడితో సమానంగా చూస్తున్నారు. కానీ కొందరు వైద్యులు మాత్రం అడిగే వారు లేకపోవడంతో తమ సంపాదనే ధ్యేయంగా మార్చుకొని కాసులను కూడబెట్టుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే...

**ప్రభుత్వానికి డుమ్మా కొట్టు... ప్రైవేట్ క్లినిక్ లో కాసులు పట్టు**

గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఒక వైద్యుడు గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నాడు. అతడు ఈ నెల 16వ తేదీ నుంచి ఈ నెల 31వ తేదీ వరకు మెడికల్ లీవ్ పెట్టాడు. తన కాలుకు ఏదో గాయం అయిందని దానికోసం 15 రోజులు లీవ్ కావాలని అధికారుల అనుమతితో సెలవు పెట్టాడు. గాయానికి సంబంధించిన పూర్తి వైద్యం కూడా పూర్తయింది. మెడికల్ లీవ్ పెట్టి సెలవు పై వెళ్లినటువంటి వైద్యుడు ఏదో విశ్రాంతి తీసుకోకుండా గుత్తి రోడ్డు లోనే తన సొంత క్లినిక్ అయినటువంటి శ్రీ వేద ప్రైవేట్ ఆసుపత్రిలో దర్జాగా విధులు నిర్వహిస్తున్నారు. సెలవులో ఉన్నప్పటికీ అనేక రోజుల నుంచి ప్రైవేట్ ఆసుపత్రికి ఆయన వెళ్తున్నట్లు సమాచారం. లక్షల్లో జీతాలు తీసుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేయాలంటే ఎన్నో కారణాలు అదే తమ సొంత ప్రైవేట్ క్లినిక్ లో పనిచేయాలంటే ఎటువంటి సమస్యలు ఉండవా అంటూ ప్రజలు నుంచి విమర్శలు దండిగా వస్తున్నాయి. ప్రైవేట్ క్లినికల్ లో ఉదయం నుంచి రాత్రి వరకు విధులు నిర్వహించి లక్షల్లో సంపాదించే ఆ వైద్యుడికి జీతం తీసుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహించాలంటే ఎంతో బాధగా ఉన్నట్లుంది అని అనడానికి ఇదొక ఉదాహరణ. ఇలాంటి వైద్యులను అడిగే వారు లేకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.

# ఎమ్మెల్యే బాలయ్య కో ఆర్డినేటర్‌గా శేఖర్..?



**పుట్టపర్తి క్రైం, మేజర్ న్యూస్:** ఆనాడు నందమూరి తారక రామారావు ప్రాతినిధ్యం వహించిన హిందూపురం నియోజకవర్గం పారిశ్రామిక, విద్య ,వైద్యం, వ్యవసాయం, సెరికల్చర్ మరెన్నో రంగాల్లో హిందూపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించిన నందమూరి తారక రామారావు ముద్ర స్థిరస్థాయిగా నిలిచి పోయింది. అయితే 2014లో ఆయన కుమారుడు సినీ నటుడు నందమూరి బాలకృష్ణ మొదటి సారి ఎమ్మెల్యేగా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలిచి తండ్రి బాటలో హిందూపురం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలని సంకల్పంతో ఎమ్మెల్యే బాలయ్య కోఆర్డినేటర్‌గా విద్యావంతుడు ప్రజా సమస్యల పట్ల అవగాహన ఉన్న నందమూరి కుటుంబానికి సుపరిచితులైన కనుమూరి చంద్రశేఖర్‌ను నియమించుకుని హిందూపురం నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడిపించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఆ రోజుల్లో హిందూపురం దాహార్తి తీర్చడానికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దృఢ సంకల్పం తీసుకున్నారు. ఈ నేపథ్యంలోనే బాలయ్య కోఆర్డినేటర్ శేఖర్ ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లి దాదాపు రూ.194 కోట్లతో గొల్లపల్లి రిజర్వాయర్ నుండి పైప్ లైన్ ద్వారానే త్రాగునీరును తీసుకువచ్చి ప్రజల దాహార్తి తీర్చి శాశ్వత పరిష్కారానికి ఎంత గానో కృషి చేశారు.





అంతే కాకుండా హిందూపురం పట్టణంలోని కూరగాయల మార్కెట్, ప్రభుత్వ ఆసుపత్రికి ప్రత్యేక నిధులు తెప్పించి మరికొన్ని భవనాలను నిర్మించి రోగులకు మరిన్ని పడకలను పెంచి మంచి వైద్యం అందించాలని ఉద్దేశంతో కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేసినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా కొడికొండ చెక్ పోస్ట్ జాతీయ రహదారి నుండి శిరా వరకు జాతీయ రహదారికి దాదాపు రూ.వేల కోట్ల ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి నిధులు తెప్పించి జాతీయ రహదారి నిర్మాణం ఏర్పాటు చేయడంలో బాలయ్య కోఆర్డినేటర్ శేఖర్ కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తుంది. పట్టణంలో ఆనాడు తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తన నియోజకవర్గంలో పశువైద్య శాల ఉమ్మడి జిల్లా కేంద్రంలో ఉండాల్సిన ఆసుపత్రిని హిందూపురంలో ఏర్పాటు చేయడంతో పశువుల పెంపకం మరింత పెరిగిందని రైతు సంఘాలు బాలయ్య కోఆర్డినేటర్ శేఖర్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే పశువైద్య శాలను కోట్లాది రూపాయలతో నిర్మించారని రైతులు,రైతు సంఘ నాయకులు చెప్తున్నారు. అంతేకాకుండా ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి అలయాన్ని చరిత్రను ప్రపంచానికి చాటి చెప్పే విధంగా మారుమూలన పడిపోయిన పురాతన శిల్పకళా నిధి లేపాక్షి ఆలయాన్ని బాలయ్యతో చర్చించి ఆయన ఆదేశాల మేరకు లేపాక్షి లో గరుడ పక్షిని నిర్మించి పర్యాటకులను ఆకర్షించడానికి లేపాక్షి ఆలయం వద్ద పార్కును ఏర్పాటు చేసి పర్యాటక అభివృద్ధికి పాటుపడిన ఘనత ఆయన హయాంలోనే జరిగింది. అదేవిధంగా లేపాక్షి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే విధంగా ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకువెళ్లి రెండుసార్లు అంగరంగ వైభవంగా లేపాక్షి ఉత్సవాలను జరిపించడానికి బాలయ్య కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ముఖ్య పాత్ర పోషించారని లేపాక్షి స్థానిక ప్రజలు నాయకులు చర్చించుకుంటూ అది శేఖర్ ఉన్నప్పుడే సాధ్యమైందని స్థానికులు చర్చించుకుంటున్నారు.అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో హిందూపురం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి బాటలో నడిపించాలని ఎమ్మెల్యే బాలయ్య మనసులో ఉన్నట్లు తెలుస్తుంది.ఈ నేపథ్యంలోనే మళ్లీ కనుమూరు చంద్రశేఖర్‌ను ఎమ్మెల్యే బాలయ్య కోఆర్డినేటర్ గా నియమించుకొని హిందూపురం నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడిపించాలని బాలయ్య ఆలోచిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.





# టిడిపి సభ్యత్వం.. కొండంత భరోసా

## – సభ్యత్వ నమోదును ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ తీసుకుంటే వ్యక్తితో పాటు ఆ కుటుంబానికి కొండెంత భరోసా అని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. శనివారం కదిరి మున్సిపల్ కార్యాలయం వద్ద నున్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్ర సాద్ హాజరై సభ్యత్వ నమోదును ప్రారంభిం చారు. సందర్భంగా నే పలువురు నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్యే కందికుంట టిడిపి సభ్యత్వాన్ని అంద జేశారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ వంద రూపాయల తో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే ఏదైనా ప్రమాదవశాత్తు అనుకోని సంఘటన జరిగితే ఆ కుటుంబానికి 5 లక్షల బీమా వర్తింప చేస్తారని తెలియ జేశారు. టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోవాలని ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, నియోజకవర్గ పరిశీలకులు వాహీద్ హుస్సేన్, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి వాల్మీకి పవన్ కుమార్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకు రాలు పర్వీన్ భాను, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, మున్సిపల్ కౌన్సిలర్లు ఎం ఎన్ ఫయాజ్ అలీ ఖాన్ ఖాన్, మహ బూబ్ భాష, రంగా రెడ్డి, సావిత్రమ్మ , రాజశేఖరా ఆచారి, కె కృష్టప్ప, గంగరాజు, బాబయ్య, అనిల్ కుమార్ రెడ్డి, పాశం రమణ, మాజీ కౌన్సిలర్లు , వార్డు ఇన్చార్జులు, యూని ట్, క్లస్టర్ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల తిరుపతికి బయలుదేరిన పాదయాత్ర బృందం



హిందూపురం మేజర్ న్యూస్ : పట్టణంలోని బాలాజీనగర్ లో వెలిసిన శ్రీ వెంకటేశ్వర దేవాలయం ఆధ్వర్యంలో శనివారం తిరుమల తిరుపతికి పాదయాత్ర బృందం బయలుదేరింది. ఈ సందర్భంగా పాదయాత్ర బృందం సమక్షంలో వేదమంత్రాలతో శ్రీదేవి భూదేవి వెంకటేశ్వర స్వామి విగ్రహాలకు అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాదయాత్ర బృందం కన్వీనర్ సి వెంకటేష్ ఆధ్వర్యంలో 4వ తిరుమల తిరుపతి పాద యాత్ర బృందం బయలుదేరింది. ఆలయ అర్చకులు ఆలయ కమిటీ సభ్యులకు పాదయాత్ర బృందం సభ్యులకు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఎంతో భక్తిశ్రద్ధలతో పాదయాత్ర బృందం ఆలయ ప్రదర్శన గావించి గోవిందా గోవిందా అనే నామస్మరణంతో తిరుమల తిరుపతికి పాదయాత్ర బృందం బయలుదేరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సుబ్రహ్మణ్యం, ప్రసాద్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్తలకు అండగా ఉంటాం..

## – మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎల్లపుడూ అండగా ఉంటామని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి భరోసాను ఇచ్చారు. కార్యకర్తల త్యాగాలు మరువలేనివి అన్నారు.వారి కోసం నా ఉపిరి ఉన్నంత వరకు సేవ చేస్తానని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండల కేంద్రానికి చెందిన టీడీపీ కుటుంబానికి మహిళా కార్యకర్త పాతిమా మరణించడంతో ఆ కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు వెళ్లి పరామర్శించారు. ఫాతిమా పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు .అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనో ధైర్యం కల్పించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆ కుటుంబానికి మాజీ మంత్రి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మాజీ మంత్రితో పాటు స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు పకడ్బందీగా జరగాలి

## – డివిజన్ స్థాయిలో నెలకొన్న పరిస్థితులను సభ్యులు పరిశీలించి తెలియజేయాలి
## – విధిగా ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహించాలి – కళ్యాణదుర్గం ఆర్డీవో బి వినూత్న



**అనంతపురం మేజర్ న్యూస్ :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు పకడ్బందీగా జరగాలని కళ్యాణదుర్గం ఆర్డీవో బి వినూత్న సంబంధిత అధికారులను ఆదేశించారు. కళ్యాణదుర్గం ఆర్డీవో కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం మధ్యాహ్నం పౌర హక్కుల పరిరక్షణ , అత్యాచార నిరోధక చట్టం (పిసిఆర్ పిఓఏ యాక్ట్) పై డివిజనల్ స్థాయి విజిలెన్స్ , మానిటరింగ్ కమిటీ సమావేశం ఆర్టీవో అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆర్డీవో బి.వినూత్న మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులను సభ్యులు పరిశీలించి తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. విధిగా ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహించాలన్నారు. ఆ సమావేశాలు విధిగా నిర్వహించేలా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికనకు రూపకల్పన చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక రకాల సంక్షేమ పథకాలను ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు వర్తింపచేయడం జరుగుతోందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇంకా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు ఉండడం తగదని, ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. బొమ్మనహల్, కంబదూరు మండలాల్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు ఎక్కువగా వస్తున్నాయని, ఇందుకు కారణమయ్యే వారిని ముందస్తుగా గుర్తించాలన్నారు. నేటికీ అంటరాని తనం ఉండడం చాలా తీవ్రమైన పరిణామమని, అంగన్వాడీలు ,పాఠశాలల్లో పిల్లల మధ్య ఎలాంటి తారతమ్యాలు లేకుండా ఉండేలా అక్కడ సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగిందన్నారు. అలాగే కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఉన్న ఎస్సీ, ఎస్టీ హాస్టల్లో అన్ని వసతులు ఉన్నాయా ,లేవా,తదితర అంశాలపై సంబంధిత అధికారుల నుండి నివేదికలు తెప్పించుకొని పరిశీలించడం జరుగుతోందన్నారు. డివిజనల్ స్థాయిలో 21కేసులు అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉండగా, 107 కేసులు పెండింగ్ ట్రైల్ లో ఉన్నాయన్నారు. సంబంధితఅధికారులు ఆ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

ఈ సందర్భంగా డివిజనల్ స్థాయి విజిలెన్స్ , మానిటరింగ్ కమిటీ సభ్యులు ఈ.ఎం.మోహన్ మాట్లాడుతూ, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిహారం జిల్లాకు 29 లక్షల రూపాయలు అందాయని అందులోంచి కళ్యాణదుర్గం డివిజన్ కు 10 లక్షలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డిఓను కోరారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్కు చెందిన తహాశిల్దార్లు, ఎంపీడీవోలు, సిడిపివోలు,ఎన్జీవోలకుచెందిన మెంబర్లు జి. సుబ్బారావు,కె.ఉపేంద్ర హరీష్,కుందుర్పి ఎంపిపి కమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

### సూర్య కథనానికి స్పందన

# ఎన్టీఆర్ పెన్షన్ భరోసా లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా నిర్వహిస్తాం

- ప్రతి మంగళ శుక్రవారాలలో ప్రత్యేకంగా కౌంటర్లను ఏర్పాటు చేస్తాం
- లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం
- లబ్ధిదారులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు
- ఉదయం 9 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సదరం క్యాంప్
- సద్వినియోగం చేసుకోవాలని పిలుపు
- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గందరగోళం అనే కథనాన్ని సూర్య దినపత్రిక శనివారం ప్రచురించింది. దీంతో స్పందించిన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు వైద్య బృందంతో కలిసి శనివారం సాయంత్రం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సదరం క్యాంపులు నిర్వహించేందుకు ప్రత్యేక చొరవ చూపుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సదరం క్యాంపును నిర్వహిస్తామన్నారు. వీటికి సంబంధించి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రత్యేకంగా నలుగురు స్టాఫ్ నర్సులతో ప్రత్యేకంగా కౌంటర్ ను ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పిస్తామని తెలిపారు. లబ్ధిదారులు తప్పనిసరిగా సదరం సర్టిఫికెట్ లో 85% పైబడి ఉన్న వారు మాత్రమే అర్హులని తెలిపారు. సదరం సర్టిఫికెట్ లేని వారు పూర్తిగా అనర్హులని తెలిపారు. ప్రభుత్వం అందించిన నిబంధనల మేరకు లబ్ధిదారులను ఎంపిక చేస్తామని సూచించారు. ప్రతి అంశానికి సంబంధించి ఆయా విభాగాలకు చెందిన ముగ్గురు వైద్య బృందం మెడికల్ బోర్డు ఆధారంగా వారికి సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందన్నారు. తల సేమియా, సికిల్ సెల్, హిమోఫిలియా కి సంబంధించి లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియకు సంబంధించి ప్రభుత్వం అందించిన నిబంధనల ప్రకారమే వారి ఎంపిక ఉంటుందని తెలిపారు. బైపాస్ సర్జరీ చేయించుకున్న వారు, ఒక కిడ్నీ ఉన్నవారు కూడా తమకు ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కు లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని అంటున్నారని అయితే వారు అనర్హులని తెలిపారు. ప్రభుత్వం సూచించిన మేరకు వారి ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. సదరం సర్టిఫికెట్ లో 85% కంటే తక్కువగా ఉన్నవారు ప్రస్తుతం బెడ్డుకు మాత్రమే పరిమితం అయినవారు, వారి పరిస్థితి అత్యంత దయనీయంగా ఉన్న నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న సదరం సర్టిఫికెట్ను రద్దు చేయించి నూతనంగా సదరం స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. వారికి లభించే సదరం ఆధారంగా వారి ప్రస్తుత పరిస్థితి పై వారికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కు అర్హులుగా సర్టిఫికెట్ను జారీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ క్యాంపులో కొనసాగుతాయని తెలిపారు. వీటిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారు మాత్రమే క్యాంపుకు హాజరుకావాలని సూచించారు. అనర్హత కలిగిన వారు అర్హత లేని వారు క్యాంపులకు హాజరై ఇబ్బందులు పడవద్దని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ఆత్మారాం, డాక్టర్ భీమసేన ఆచారి, డాక్టర్ భాస్కర్, డాక్టర్ హరీష్, ఆర్ ఎం ఓ లు డాక్టర్ పద్మజ, డాక్టర్ హేమలత పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదుతో మనశక్తి ఏంటో చూపిద్దాం

**-పార్టీ అధికారంలోకి వచ్చాక మనపై నమ్మకం పెరిగింది**
**-టీడీపీ సభ్యత్వనమోదులో పరిటాల శ్రీరామ్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ప్రస్తుతం దేశమంతా టీడీపీవైపు చేస్తోందని. సభ్యత్వనమోదు ద్వారా మనశక్తి ఏంటో చూపిద్దామని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ అన్నారు. శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పరిటాలశ్రీరామ్ లాంచనంగా ప్రారంబించారు.ముందుగా శివానగర్ లోని శివాలయంలో పరిటాలశ్రీరామ్ శివునికి ప్రత్యేక పూజలు చేయిం చారు. అనంతరం టీడీపీసభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అక్కడినుంచే ప్రారంబిం చారు. పార్టీలోని ముఖ్యనాయకులతో సభ్యత్వనమోదు చేయించారు. ఈ సందర్భంగా పరిటాలశ్రీరామ్ మాట్లాడుతూ... దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా టీడీపీకి కార్యకర్తల బలం ఉందన్నారు. పార్టీ కోసం ప్రాణాలైనా ఇచ్చేందుకు వారు సిద్ధంగా ఉంటారన్నారు. అలాంటి కార్యకర్తలకు, పార్టీని నమ్ముకున్న వారిసంక్షేమం కోసం జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేశ్ భీమా సౌకర్యాన్ని తీసుకుకొచ్చారన్నారు. గతం లో రూ.100 కడితే రూ.2లక్షలు బీమా ఉండేదని, ప్రస్తుతం రూ.5 లక్షలకు పెంచడం జరిగిందన్నారు.అలాగే ఏదైనా సహజ మరణం చెందితే మట్టి ఖర్చులకు రూ.10వేలు ఇస్తారన్నారు. కుటుంబ పెద్దను కోల్పోతే వారిపిల్లల చదువులు, ఉద్యోగాల కల్పనకు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు కమతంకాటమయ్య, చింతలపల్లిమహేశ్ చౌదరి, పరిశేసుదాకర్, పణికుమార్,సంధారాఘువ, పురుషోత్తంగౌడ్, బీమనేని ప్రసాదా నాయుడు, మారుతి రెడ్డి, మాధవ రెడ్డి, రాఘవ రెడ్డి, నాగూర్ హుస్సేన్, రాళ్లపల్లిషరీప్, జింకా పురుషోత్తం, పల్లపు రవీంద్ర,పల్లపు శివశంకర్, తిరువీదులరవీంద్ర, పాల్గొన్నారు.

# తెదేపాలో సభ్యునిగా చేరితే సమాజంలో గుర్తింపు..!

**-మండల కన్వీనర్ నారాయణరెడ్డి**



బత్తలపల్లి మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీలో సభ్యునిగా చేరడం సమాజంలో గుర్తింపు లభించే పరిస్థితి ఉందని మండల తెలుగుదేశం పార్టీ నేతలు పేర్కొన్నారు. శనివారం మండలంలోని గరిశనపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్య క్రమాన్ని మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ సురేంద్ర నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ స్థాపించినప్పుడు రూ.1 తో ప్రారంభమైన పార్టీ సభ్యత్వం రూ.5 రూపాయల నుంచి నేడు రూ.100 రూపాయలు చేయడం జరిగిందన్నారు. రూ లక్ష కట్టిన వారికి శాశ్వత సభ్యత్వం కల్పిస్తున్నట్లు రూ. 100 రూపాయలు కట్టిన వారికి సభ్యత్వం తీసుకున్న వారికి గతంలో రూ రెండు లక్షలు ఉన్న ప్రమాద బీమాను రూ 5 లక్షలకు పెంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, క్లస్టర్ ఇన్చార్జ్ సురేంద్ర నాయుడు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు శ్రీనివాసులు,మండల ప్రధాన కార్యదర్శి రవి, సుబ్బ రాయుడు, బుజ్జి, కేశవ, ధరూర్ శేఖర్,తెలుగు యువత అధ్యక్షుడు మోహన, తరిగోపుల చౌదరి,చంద్రశేఖర్, శ్రీరాములు, నాగేంద్ర, కృష్ణమూర్తి, ధరూర్ రామకృష్ణ, నాగప్ప, శ్రీనివాసులు, ఉమాపతి నాయుడు, మోహన, సురేంద్ర, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## 28న ప్రజాఫిర్యాదులపై ప్రజా దర్బార్ కార్యక్రమం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కారం చేయడా నికి ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగు తుందని తహసీల్దార్ మారుతీ ప్రసాద్ తెలిపారు. మండల కాంప్లెక్స్ సముదా యంలోని వెలుగు ఐకెపి కార్యాలయంలో ఈ నెల 28వ తేదీన సోమవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అయన తెలుపుతూ ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత జోళి శాఖ మంత్రి సవితమ్మ హాజరవుతారని నేరుగా ప్రజలనుండి ఫిర్యాదు స్వీకరిస్తారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన తెలిపారు. ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని మండలంలోని ప్రజలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండ లంలోని అధికారులు సిబ్బంది తప్పనిసరిగా ప్రజా దర్బార్ కార్యక్రమంలో సంబంధిత నివేదికలతో హాజరు కావాలన్నారు. ఈ సమావేశానికి మండలం లోని మండల స్థాయి అధికారులు తమ శాఖలకు సంబంధించిన అభివృద్ధి కార్య క్రమాల ప్రగతి నివేదికలతో హాజరు కావాలని తెలిపారు.

## టిడిపి సభ్యత్వ నమోదును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



**- మండల కన్వీనర్ సోమశేఖర్**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల కన్వీనర్ సిమశేఖర్ అన్నారు. తేదేపా జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండ దండ నిలిచి ఆదుకోవాలన్నా లక్ష్యంతో పార్టీ సభ్యత్వనమోదు కార్యక్రమం చేపట్టామని అయన తెలిపారు. ఎలాంటి ప్రమాదాలు జరిగిన ఆ కుటుంబాన్ని ఆదుకోవన్న ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 26 నుండి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేసుకుంటే వారికి 5 లక్షల ప్రమాద బీమా తో పాటు అనేక సౌకర్యాలు కల్పిస్తూన్నారు. అలాగే మండలానికి ఇరువురు సూపర్వైజర్లను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి సభ్యత నమోదు కార్యక్రమం పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవితమ్మ ఆదేశాల మేరకు శనివారం ప్రారంభించారు. అదేవిధంగా మండలంలోని గౌని వారిపల్లీ పంచాయతీలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బాలకృష్ణ చౌదరి, జిల్లా కార్యదర్శి బిరే వేణుగోపాల్ రాయల్, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, ఉత్తమ రెడ్డి, నిమ్మల శ్రీధర్, చంద్ర, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, పార్లమెంట్ మైనార్టీ కార్యదర్శి, మాజీ కో ఆప్షన్ సభ్యులు అజ్మతుల్లా, వార్డు సభ్యులు నాగరాజు, తిరుపాల్, రాజారెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ సుబ్రమణ్యం, సుబ్బారెడ్డి, ఏమానుల్లా, హరి, లక్ష్మీ నారాయణ, అనుమోలు హరి, రుషబ దేవుడు, చాంద్ భాషా, బాలకృష్ణ, అమర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెదేపా సభ్యత్వ నమోదు ప్రారంభం



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం బత్తలపల్లి మండలంలో శనివారం ప్రారంభమయింది. క్లస్టర్ ఇంచార్జ్ నెట్టెం వెంకటరమణ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. తెదేపా సభ్యత్వం నమోదు చేయడం వల్ల పార్టీ కార్యకర్తల సభ్యత్వం ఉన్న సభ్యులకు ఐదు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ లభిస్తుందని అదేవిధంగా విద్య, వైద్యం, ఉపాధి మొదలగున ప్రయోజనాలు చేకూరాలని తెలిపారు. సభ్యత్వ నమోదుకు 100 రూపాయలు చెల్లించి సభ్యత్వ నమోదు చేసుకోవాలని సూచించారు.

## మలసముద్రంలో టిడిపి సభ్యత్వ నమోదు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండల పరిధిలోని మలసముద్రం పంచాయతీ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్య క్రమం నిర్వహించారు. సర్పంచ్ సువర్ణ శ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం ప్రారం భించారు. దేశంలోనే పార్టీ సభ్యర్థం ద్వారా కార్యకర్తలను ఆదుకొంటున్న పార్టీ తెలుగుదేశం అని కార్యకర్తలు తమ పేర్లను నమోదు చేసుకొని సభ్యత్వం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి మరియు మల సముద్రం పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలుకార్యకర్తలకు కష్టాల్లో అండగా ఉండేది తెలుగుదేశం పార్టీ మాత్రమే.. టిడిపి సీనియర్ నాయకులుపాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు చేయించడం బాధ్యతగా తీసుకోవాలి..



**రామగిరి మేజర్ న్యూస్:** కార్య కర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉండేది ఒక తెలుగుదేశం పార్టీ నేనని మండల టిడిపి సీనియర్ నాయకులు ఎల్ నారాయణ చౌదరి, రామ్మూర్తి నాయుడు, హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య పేర్కొన్నారు. శని వారం మండలంలోని ఎంసి పల్లి పంచాయితీ గరిమేకలపల్లి గ్రామంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు చొరవ తీసుకొని సభ్యత్వ నమోదు చేయించాలని తెలిపారు. మొబైల్ ఫోన్స్ కంప్యూటర్ ద్వారా వాట్సాప్ టెలిగ్రామ్ లింకు ద్వారా ఆన్లైన్లో కొత్త సభ్యత్వం తీసుకోవచ్చని తెలిపారు. అలాగే పాత సభ్యత్వం రెన్యువల్ చేసుకోవచ్చని వారు తెలిపారు. మనందరం సభ్యత్వం తీసుకుంటే ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయనేది మనం ప్రజలకు వివరించాలని వారు తెలియజేశారు. గతంలో సభ్యత్వం నమోదు చేసుకున్న వారు రెన్యువల్ కచ్చితంగా చేయించుకోవాలని అలా చేయించకపోతే కార్డు ద్వారా వచ్చే ప్రయోజనాలు అందవని సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్, మాజీ ఎంపీపీ పరందామయాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మారుతీ ప్రసాద్ ,తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది.

## పోలీస్ శాఖపై అవగాహన పెంపొందించుకోవాలి




**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో విద్యార్థులతో అవగాహన కార్యక్రమాన్ని ఎస్ఐ రమేష్ బాబు ఏర్పాటు చేసి పోలీస్ శాఖ పై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు . శనివారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమందేపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన 10వ తరగతి పిల్లలకి ఓపెన్ హౌస ప్రోగ్రాం చేపట్టి వారికీ స్టేషన్ యొక్క అడ్మినిస్ట్రేషన్ గురించి, పోలీస్ వ్యవస్థ గురించి, డయల్ 100, సైబర్ క్రైమ్, డ్రగ్స్, గంజాయి, క్రైమ్ ఆగెనేస్ట్ చిల్డ్రన్స్, ఆక్సిడెంట్స్ అండ్ క్రైమ్ ని ప్రివెంట్ చేసే క్రమంలో భాగంగా కామన్ మ్యాన యొక్క పాత్ర గురించి తెలియచేయడం జరిగింది. అదేవిధంగా ప్రతి ఒక్క విద్యార్థి తమ కుటుంబాలలో ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ మీరు తెలుసుకున్న విషయాలను చుట్టుపక్కల వారికి తెలియజేస్తూ సమాజం మంచి మార్గంలో నడపడానికి తమ వంతుగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పోలీస్ శాఖ వారు పాల్గొన్నారు.

# తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

**– ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె**

నల్లమాడ, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ష్టాత్మకంగా తీసుకొని సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిం చాలని పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం మండలం లోని మండల కేంద్రమైన మైలేజ్ శంకర్ ఇంటి వద్ద కార్యకర్తల సమావేశం నిర్వహించి తెలిపారు. నల్లమాడ మండల వ్యాప్తంగా తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని విజయ వంతం ప్రతి కార్యకర్త ఇంటింటి వద్దకు వెళ్లి నమోదు చేయించా లన్నారు. సభ్యత్వం చాలా కీలకమైనదని ప్రమాదవశాత్తు మర ణించిన ప్రమాద బీమా తదితర సౌక ర్యాలను కలుగు తాయన్నారు. మృతి చెందిన వెంటనే ఆ కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించి ఆదుకునే అవకాశం కూడా ఉంటుంద న్నారు. 5 లక్షల రూపాయలు ప్రమాద బీమా ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. ప్రతి కార్యకర్త వందమందికి తగ్గకుండా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని నాయ కులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మైలే రామచంద్ర, సలాం ఖాన్, రమణారెడ్డి, శివ ప్రసాద్ రెడ్డి, చారుపల్లి చంద్ర, కె బయా రెడ్డి, మాజీ డైరెక్టర్ నరసింహులు, అరవిం ద్ బాబు, ఎం రవికు మార్, మహిళ నాయకురాళ్ళు అంజనమ్మ, మణికుమారి, ఫీల్డ్ అసిస్టెంట్లు మంజు నాథరెడ్డి, సురేందర్ రెడ్డి, రమేష్ నాయు డు, నరసింహారెడ్డి, డీలర్లు మధుసూదన్ రెడ్డి, శివారెడ్డి, వెంకటరామిరెడ్డి, ప్రసాద్ రెడ్డి, రంగ నాయకులు, బాబు, అని మేటర్లు, నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోటీల్లో ఎంపికైన విద్యార్థికి సైకిల్ బహుకరణ



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ఎస్ జి ఎఫ్ క్రీడల్లో రాష్ట్ర పోటీలో ఎంపికైన మండలంలోని సోమలాపురం గ్రామానికి చెందిన విద్యార్థి హెచ్. ప్రవీణ్ కు తనకు గుర్తుగా, తమ వంతు సహకారంగా నూతన సైకిల్ ను స్థానిక ఎంపీటీసీ సభ్యుడు మొండి మల్లికార్జున క్రీడాకారుడుకి సైకిల్ను బహకరించాడు. ఈ సందర్భంగా ఎంపిటిసి సభ్యుడు మొండి మల్లికార్జున మాట్లాడుతూ రారున్న రోజుల్లో తమ వంతు సహకారంగా అందించినట్లు మల్లికార్జున తెలిపారు. దీంతో క్రీడాకారుడు ఎంపిటిసికు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ సత్యసాయి జిల్లా అర్బన్ జిల్లా సమాఖ్య ఏర్పాటు



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా అర్బన్ జిల్లా సమాఖ్య నూతన కమిటీని ఏర్పాటు చేసినట్టు మెప్మా జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ రమాదేవి పేర్కొన్నారు. శనివారం అనంతపురం పట్టణంలోని ప్రశాంతి జిల్లా సమైక్య కార్యాలయం నందు సంస్థాపక నిర్మాణంలో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లాలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాకు సంబంధించిన పట్టణ సమాఖ్య పదాధికారులు, పట్టణ సమైక్య ఆర్పీల ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రంలో ఇకనుంచి నెలవారి సమావేశాలు నిర్వహిస్తూ, మెప్మా పట్టణ సమాఖ్యల పనితీరు, మెప్మా కార్యక్రమాలపై పట్టణ సమాఖ్య పదాధికారులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా నూతన అధ్యక్షురాలుగా విజయలక్ష్మి, ఉపాధ్యక్షులుగా సిరీన్, కార్యదర్శిగా యు. పద్మావతి, సహాయ కార్యదర్శిగా పద్మావతి, కోశాధికారిగా కాంతమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్న ట్టు ప్రాజెక్టు డైరెక్టర్ రమాదేవి పేర్కొన్నారు.

## శుభ్రత పాటించండి : ఎంఈఓ



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : బీసీ బాలుర వసతి గృహం నందు శుభ్రత పాటించాలని ఎంఈ ఓ- 2 సుబ్బిరెడ్డి తెలి పారు. శనివారం బీసీ బాలుర వసతి గృ హాన్ని తనిఖీ చేసి మెనూ ప్రకారం ఆహా రం వడ్డించాలని వర్కర్లకు తెలిపారు. వసతి గృహం లోని వంటగది బాత్రూమ్ లను పరిశీలించి శు భ్రపరచాలని సూచించారు. అనం తరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాల యాన్ని తనిఖీ చేశారు. రాష్ట్ర విద్యాశాఖ ఒక టవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ఆపార్ ఐడి జనరేట్ చేయ మని ఆదేశాలు ఇవ్వడంతో ప్రతి పాఠశాలకు వెళ్లి ఆపార్ ఎంతవరకు జనరేట్ చేశారన్నది తెలుసుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం లో కస్తూరిబా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ రిహానా, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండాలి : ఎంపీడీఓ



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటు లో ఉండాలని ఎంపీడీఓ రఘునాథ్ గుప్త అన్నారు. శనివారం మండల పరిధిలోని కె.పూల కుంట సచివాలయం ను ఆకస్మిక తనిఖీ చేశారు. హాజరు నమోదు రిజిస్టర్ ను పరిశీలించి సిబ్బంది వివరాలు వారి పనితిరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహిం చారు. ఎంపీడీఓ రఘునాథ్ గుప్త మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు సిబ్బంది సమయ పాలన పాటించి సమస్యలు పై సచివాలయం కు విచ్చేసే ప్రజలతో మర్యాద పూర్వకంగా నడుచుకొని, వారిస మస్య పరిస్కారం కొరకు కృషి చేయాలని విధినిర్వహణ లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చ రించారు. సమ న్వయంతో విధులు నిర్వహించాలని తెలిపారు. ఎంపీడీఓ వెంట ఆర్.డబ్లయు స్ విశ్వ, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## పనులను పరిశీలించిన ఎంపీడీవో



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ మండలంలోని కదిరి కుంట్లపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న సోక్ పిట్స్ పనులను శనివారం ఎంపీడీవో పోలప్ప పరిశీలించారు. పనులు నాణ్య తగా ఉండాలని ఆదేశించారు. లేని పక్షంలో చర్యలు ఉంటాయని వివరించారు. ఎంపీడీవో వెంట ఏపిఓ, టిఏలు, ఎఫ్ ఏ లు ఉన్నారు.

## విద్యార్థులు ఒత్తిడిని జయించడం ఎలా..?



హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని 7స్టార్ ఫంక్షన్ హాల్లో శేఖర్ ట్యూషన్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులు ఒత్తిడిని జయించడం ఎలా అనే కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి విద్యార్థులకు ఉచితంగా సెమినార్ క్లాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా జెఎస్పి రాజ్ (చీఫ్ ఆర్బిటర్ వరల్డ్ మెమరీ కౌన్సిల్ ఫర్ ఇండియా) హైదరాబాద్ వారి చేత విద్యార్థులకు అద్భుతమైన జ్ఞాపకశక్తి ఎలా పెంచుకోవాలనే ప్రదర్శన చేశారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులకు సూపర్ స్పీడ్ మ్యాత్ టిప్స్ ,పవర్ఫుల్ మెమొరీ సీక్రెట్,హౌ టు ఫోకస్ ఆన్ స్టడీస్,వాల్యూ ఆఫ్ పేరెంట్స్,అనే ఐదు అంశాలపై ప్రత్యేకంగా విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా యండమూరి వీరేంద్రనాథ్ స్టూడెంట్స్ కోసం ప్రత్యేకంగా రాసిన నూరు టిప్స్ టు గెట్ టాప్ ర్యాంక్ అనే పుస్తకాన్ని విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మల్లిరెడ్డిపల్లిలో పశుగణన గోడ పత్రాల ఆవిష్కరణ

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మల్లిరెడ్డి పల్లి పంచా యతీ రైతు సేవా కేంద్రం నందు 21 వ అఖిలభారత పశు గ ణన గోడ పత్రాలను శనివారం విడుదల చేయడం జరిగింది. ఇందులో భాగంగా పశు సంవర్ధక సహా యకులు బి. సుధాకర్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో ఎన్ని పశువులు ఉన్నాయి, అందులో గొర్రెలు, మేకలు, ఆవులు, కోళ్లు, గేదేలు, ఎన్ని ఉన్నాయి దాదాపు గా 16 రకాలు సర్వే చేయడం జరుగు తుందన్నారు. ఈనెల 25 నుండి 28 వరకు పశుగణన కార్యక్రమం జరుగుతుంది అం దువలన గ్రామంలో ప్రతి ఇంటికి వచ్చి సర్వే చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మల్లిరెడ్డి పల్లి మాజీ ఎంపీపీ హరినాయక్ మాట్లా డుతూ పశు సంవర్ధక రంగంపై ఆధారపడిన కుటుంబాల జీవనో పాధికి తోడ్పడేలా కార్యక్రమాలు రూప కల్పనకు ఉపకరి స్తుందని తెలిపారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకోవాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ హరి, మహిళా పోలీస్ రెహానా , గ్రామస్తులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం



తనకల్లు, మేజర్ న్యూస్ : కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేర కు తనకల్లు మండలం కొక్కంటి గ్రామం నందు బూత్ కన్వీనర్ మధుకర్ నాయుడు, గిరిధర్ నాయుడు ల ఆధ్వర్యంలో శనివారం తెలుగుదేశం పార్టీ సభ్యత కార్యక్రమం జోరుగ ప్రారంభించిన తెదేపా నాయకులు ప్రారంభించారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి తెలుగుదేశం పార్టీ భీమా ప్రకటించిందో ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు సభ్యత్వ నమోదు ను అయ్యే విధంగా వంద రూపాయలు తీసుకొని ప్రతి ఒక్కరికి కూడా సభ్యత నమోదు చేయడం జరుగు తుందన్నారు. ప్రతి ఒక్క పంచాయతీలో పార్టీ నాయకులు పాల్గొని ఈ కార్యక్రమ విజయవంతం చేసే విధంగా చురుగ్గా పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూ షణ, క్లస్టర్ ఇంచార్జ్ పీజీ మల్లికార్జున, బూత్ కన్వీనర్ మధుకర్ నాయుడు, గిరిధర్ నాయుడు, అజయ్ కుమార్, హరి ప్రశాంత్ నాయుడు, రమణ, శంకర స్వామి, శ్రీరాములు, సుబ్బిరెడ్డి, రమణ, వాల్మీకి అశోక్, పులి మహేష్, ఆదినా రాయణ, మహబూబ్ బాషా ఇరాన్ సాబ్, వెంకటరమణ పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందికుంట

**– నవంబర్ 11న విగ్రహావిష్కరణ**



కదిరి,మేజర్ న్యూస్: స్వాతంత్ర సమర యోధుడు వడ్డే ఓబన్న విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం నవంబర్ 11న జరగనుంద జరగనుందని, అందుకు సంబంధించి కరపత్రాలను వడ్డెర సంఘ నాయకులు ఎమ్మెల్యే కండికుంట వెంకటప్రసాద్ చేతుల మీదుగా శనివారం ఎమ్మెల్యే కార్యాలయం నందు ఆవిష్కరింప చేశారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ కదిరిలో వడ్డెర ఓబన్న విగ్రహం ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. వడ్డెర్లు అంటే మాకు అమితమైన ప్రేమ అని, వారు కష్ట జీవులని, వారి ఆరాధ్య దైవం , రేనాటి వీరుడు విగ్రహావిష్కరణ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి వట్టెర్లు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆ సంఘ నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సైదాపురం రమణ, అధ్యక్షులు డాబా గంగయ్య, ఉపాధ్యక్షులు నరసింహులు, కోశాధికారి చల్లా చంద్రశేఖర్ బాబు, సభ్యులు చిన్న వెంకటరమణ, నారాయణ, ప్రసాద్, పెద్ద వేమయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్కిల్ సెన్సస్ సర్వేకు సచివాలయ సిబ్బందికి సహకరించాలి : జిల్లా కలెక్టర్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టత్మకంగా చేపట్టిన నైపుణ్య గణనను శ్రీ సత్యసాయి జిల్లాలో నవంబర్ మొదటి వారంలో ప్రారంభించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా సోమవారం జిల్లా స్థాయి శిక్షణ పుట్టపర్తి లోని డిఆర్డిఏ కార్యాలయంలో ఉదయం 09.30 కి జరుగుతుందని, జిల్లా స్థాయి లో శిక్షణ తీసుకున్న వారు, వారి యొక్క మండలాలలో మిగతా సచివా లయం ఉద్యోగులకు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో, మునిసిపల్ పట్టణాలలో ఈ శిక్షణలు, ఎంపీడీఓ, మునిసిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుం దన్నారు. సర్వేలో 15 నుండి 59 సంవత్సరాలు వయసు గల వారి నుండి సమగ్ర డేటా ను తీసుకోవడం జరుగుతుందని ,దీని ద్వారా ప్రాంతీయ



ఇండస్ట్రీ కి అనుగుణంగా ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి ఉపయోగ పడుతుందని తెలియజే శారు. గ్రామ సచివాలయాలు,స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మరియు ఇతర శాఖల సిబ్బంది స్కిల్ సెన్సస్ సెర్వే లో పాల్గొంటారన్నారు. నైపుణ్య గణన ద్వారా జిల్లాలోని యువతకు ఉద్యోగ ఉపాధి అవకా శాలను మెరుగు పరచటానికి వీలవుతుందన్నారు. ఆధార్ ఆధారిత ఓటిపి, బయోమెట్రిక్ ద్వారా యానిమరేటర్లు వివరాలను సేకరిస్తారని, ఓటీపీని బహిర్గతం చేసే విషయంలో ప్రజలు ఎలాంటి అపోహాలకు గురి కావద్దని సూచించారు. స్కిల్ సెన్సెస్ కోసం ఏపీ నైపుణ్య అభివృద్ధి సంస్థ ప్రత్యేకంగా రూపొందించిన నైపుణ్యం యాప్ ద్వారా అభ్యర్థుల వివరాలు నమోదు చేయడం జరుగుతుం దన్నారు. ఒక్కో అభ్యర్థికి 70 నుంచి 80 ప్రశ్నలు నమోదు చేయాల్సి రావటంతో పది నిమిషాల వరకు సమయం పడుతుందని, ప్రజలు విద్యార్హత సర్టిఫికెట్లు ఇతర అవసరమైన సమాచారాన్ని ముందుగా సిద్ధం చేసుకుని ఉంటే సర్వే త్వరగా పూర్తిచేస్తే వీలు కలుగుతుందని తెలియజేశారు. జిల్లాలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రతి ఒక్కరూ సచివాలయ సిబ్బందికి సహకరించాలని కోరారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## టీడీపీ సభ్యత్వంతో టీడీపీ కుటుంబ సభ్యులకు భరోసా

- ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం
- టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుతో కార్యకర్తల కుటుంబా లకు కొండంత భరోసాను కల్పిస్తోం దని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగం గా శనివారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వం ఉంటే పార్టీలో, ప్రభుత్వంలో పదవులు వస్తాయని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొ న్నారు. సభ్యత్వ కార్డు ఉండి ప్రమాద శావత్తు మరణిస్తే వారికి 5 లక్షల రూపాయలు ప్రమాద బీమా సౌక ర్యం ఉంటుందన్నారు. టీడీపీ సభ్యత్వ నమోదును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్రంలో పుట్టపర్తి నియోజక వర్గాన్ని రికార్డు స్థాయిలో టీడీపీ సభ్యత్వాలు చేసి అగ్రభ్భాగంలో నిలిపే విధంగా పని చేద్దామని పిలుపు నిచ్చారు. నియోజకవర్గంలో 50 వేల సభ్య త్వాలు తగ్గకుండా చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని పిలుపు నిచ్చారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఈ దీపావళికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అంద జేస్తామని, త్వరలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం మంచి నిర్ణయంతీసుకుందన్నారు. ఈసారి సత్యసాయి జిల్లా నుంచి రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు చేపట్టేందుకు ప్రతి ఒక్కరూ ముందు కు రావాలని ఆయన పిలుపునిచ్చారు. టీడీపీ సభ్యత్వం తీసుకున్న వారికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కే. జయచంద్ర ,మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి, మాజీ కన్వీనర్ రాజారెడ్డి, బొడ్డు జయన్న , తుమ్మల మహబూబ్ బాషా, పీట్ల సుధాకర్, శివా రెడ్డి, మల్లాపల్లి ఓబుల్ రెడ్డి, ఆంజనప్ప, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో హుండీ చోరీ

**మడకశిర, మేజర్ న్యూస్:** ఆంజనేయ స్వామి దేవాలయంలో హుండీనీ గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసిన ఘటన మండల పరిధిలోని మనూరు గ్రామంలో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో చోటు చేసుకుంది.ఈ విషయాన్ని గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు శనివారం సీఐ రామారావుకు దృష్టికి తీసుకెళ్లగా,. ఈ విషయంపై సీఐ రామారావు స్పందించి, హుండీ నీ దొంగలించిన ఆగంతకులను వెంటనే పట్టుకుని వారికి తగిన శిక్ష పడే విధంగా చూస్తామని గ్రామ ప్రజలకు,ఆలయ కమిటీ సభ్యులకు ఆయన హామీ ఇచ్చారు.

## శ్రీ సత్యసాయి మహా సమాధి దర్శనార్థం విచ్చేసిన వెనిజులా దేశ ఉపాధ్యక్షురాలు



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** వెనిజులా దేశానికి చెందిన ఉపాధ్యక్షురాలు రోడ్ రిడ్జ్ డెల్సి బృందం శ్రీ సత్యసాయిబాబా మహాసమాధి దర్శనార్థం పుట్టపర్తికి విచ్చేసింది.శనివారం సాయంత్రం ప్రత్యేక విమానం ద్వారా వెనిజులా దేశానికి చెందిన బృందం సత్య సాయి విమానాశ్రయం కు చేరుకుంది. వారికి శ్రీ సత్యసాయి ట్రస్ట్ ఆర్గనైజింగ్ ట్రస్టి ఆర్జే రత్నాకర్, అడిషనల్ ఎస్పీ శ్రీనివాసులు, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, ఏఆర్ డిఎస్పి విజయ్ కుమార్ తదితరులు వారికి స్వాగతం పలికారు. శ్రీ సత్యసాయి బాబా మహాసమాధి దర్శనం కోసం వెనిజు లా దేశానికి చెందిన బృందం ప్రత్యేక విమానం ద్వారా చేరుతుందని ట్రస్ట్ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి.

## కబ్జాదారులపై చర్యలు తీసుకుని న్యాయం చేయండి..

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామం సర్వేనెంబర్ 320-1లో 1999లో టెంకాయాలు అమ్ముకుని జీవిస్తున్న తమకు అప్పటి ప్రభుత్వం ఇళ్ల పట్టాలు మంజూరు చేసిందని, ఆ స్థలంలో పునాదులు వేసుకున్నామని, గత వైసీపీ ప్రభుత్వంలో మాకు ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలను ఆక్రమించుకోవాలని ప్రయత్నించారని, ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని బాధితులు శనివారం అనంతపురము రూరల్ మండల తహశీల్దార్ మోహన్‌కుమర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో బాధజతులు ఉత్తన్న, కమలమ్మ, సరళ, లింగమయ్య, సావిత్రి, వెంకటేశులు, మేరి, లక్ష్మీదేవి శారద, శంకర, బ్రహ్మయ్య గంగాధర్, పెద్దక్క తదితరులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నేకొత్తపల్లి,

## చౌలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్ఓ

**హిందూపురం మేజర్ న్యూస్:** రూరల్ మండల పరిధిలోని చౌలూరు గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని( డి ఎం అండ్ హెచ్ ఓ ) మంజు వాణి తనిఖీ చేయడం జరిగింది .ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ఓ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కలియ తిరిగి కాన్పుల వార్డు. రోగుల వార్డు. ల్యాబ్ రూమ్ క్షుణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బంది హాజర పట్టిక, ఓపి హాజరు పట్టిక, వైద్య ఆరోగ్య సేవలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆస్పత్రికి వచ్చే బాధితులకు సక్రమంగా ఆరోగ్య వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచిం చారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ వాటి నివారణ కు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం పీహెచ్సి లో కాన్పులు బాగా జరిగాయని భవిష్యత్తులో మరింత పురోగతిని సాధించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు బీవీ చంద్రశేఖర్, శాంతకుమారి,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి





-వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలి
-అధికారులతో ధర్మవరం నియోజకవర్గ
టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్
-సీఐ నాగేంద్ర ప్రసాద్ కి పరిటాల శ్రీరామ్ పరామర్శ

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని శ్రీదేవి థియేటర్, గాంధీనగర్ ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. శనివారం ఆయన మున్సిపల్ అధికారులతో కలిసి ధర్మవరం పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా గాంధీనగర్ లోని కబరస్థాన్ లో వర్షపునీరు భారీ స్థాయిలో ఉండటాన్ని శ్రీరామ్ పరిశీలించారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. వర్షం వచ్చిన ప్రతి సారి ఇలాంటి సమస్యే వస్తోందని పలువురు మైనార్టీలు అన్నారు. దీనికి శాశ్వత పరిష్కారం ఏంటన్నదానిపై ఆలోచించాలని శ్రీరామ్ అన్నారు. మరోవైపు శ్రీదేవి థియేటర్, గాంధీనగర్ లో ఉన్న డ్రైనేజీలను శ్రీరామ్ పరిశీలించారు. చిన్న వర్షం కురిసినా.. మోకాలి లోతులో నీరు చేరుతోందని స్థానికులు అన్నారు. కనీసం మనుషులు నడిచే వెళ్లే అవకాశం కూడా ఉండదన్నారు. డ్రైనేజీలోని మట్టి, చెత్తా చెదారం రోడ్లపై అలాగే ఉండిపోతోందన్నారు. ఈ సమస్యకు పరిష్కారం ఏంటన్నది మున్సిపల్ అధికారులతో చర్చించారు. శ్రీదేవి థియేటర్ ప్రాంతం దిగువ ప్రాంతంలో ఉండటం, అలాగే డ్రైనేజీలు కుచించుకుపోవడం వంటి దీనికి ప్రధాన కారణాలుగా గుర్తించారు. ఈసమస్యకు శాశ్వత పరిష్కారం ఏంటన్నది అధికారులు గుర్తించాలన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.

**సీఐ నాగేంద్ర ప్రసాద్‌కు పరామర్శ**

ఇటీవల ధర్మవరం సీఐ నాగేంద్ర ప్రసాద్ తల్లి హత్యకు గురైన నేపథ్యంలో ఆయన్ని శ్రీరామ్ పరామర్శించారు. ఈ సంఘటన తనకు చాలా బాధ కల్గించిందని.. నమ్మిన వారే ఇలా చేయడం దుర్మార్గం అన్నారు. ఈ ఘటన నుంచి త్వరగా కోలుకుని.. తిరిగి విధుల్లో బీజీ కావాలని శ్రీరామ్ సీఐతో అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కమతం కాటమయ్య, పరిసే సుధాకర్, శందా రాఘవ, కొత్తపేట అది, నాగూర్ హుస్సేన్, మారుతి రెడ్డి, వరదరాజులు, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ/ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ మెంబర్ ఎంపిక



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ (ఎస్సీ/ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ మెంబర్) గా గోరంట్ల పట్టణానికి చెందిన దేవరకొండ ఉమాశంకర్‌ను సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్ సారు ఎంపిక చేసినట్లు అతను తెలిపారు. ఈ సందర్భంగా దేవరకొండ ఉమాశంకర్ మాట్లాడుతూ ఇంత గొప్ప అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ నా మీద నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన కలెక్టర్‌కి మరొక్క సారి ధన్యవాదములు ఎస్టీ ఎస్సీ సమస్యల పైన నిరంతరం కృషి చేస్తూ సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తామన్నారు. అంతేకాకుండా ఏపీ ఎరుకల ప్రజా సంక్షేమ సంఘంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా పనిచేస్తూ ఎరుకల జాతి సమస్యలు దళిత గిరిజన సమస్యల మీద అనేక ఉద్యమాలు చేసి జాతి అభివృద్ధి కోసం జాతి ఐకమత్యం కోసం అనేక అవేర్నెస్ ప్రోగ్రామ్స్ జాతి ప్రజలను చైతన్యవంతులు చేస్తూ ముందు వరుసలో ఉండేవాని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాల పైన దళిత గిరిజన భూ సమస్యల పైన దళిత గిరిజన ఉద్యోగ రిజర్వేషన్లను ప్రమోషన్లలోను దళిత గిరిజన విద్యార్థుల కోసం రెసిడెన్షియల్ స్కూల్లో సీట్లు పెంపు కోసం పనిచేయడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రంలో ఏకలవ్య విగ్రహాలు అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాట్లు నా వంతు అనేక విరాళాలు కూడా ఇవ్వడం జరిగింది. బోయ వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చకూడదని అనేక నిరసన కార్యక్రమాలు చేయడం జరిగింది. మరియు అంబేద్కర్ జయంతిమరియు ఏకలవ్య జయంతి జగజీవన్ రామ్ జయంతి మరియు అల్లూరి సీతారామరాజు జయంతి ప్రపంచ ఆదివాసి దినోత్సవం అనేక ఎస్సీ ఎస్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. ఇదేవిధంగా ఎస్సీ ఎస్టీ సమస్యల మీద పోరాటం చేసే దానికి మంచి సదవకాశాన్ని నాకు కల్పించిన జిల్లా కలెక్టర్ కి మరియు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారికి ఎస్టీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని ఆయన అన్నారు.

# బెలుగుప్ప మండలంలో పశుసంపద వివరాల సేకరణ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు 21వ అఖిల భారత పశుగణన లో భాగంగా మండలంలోని ఎర్రగుడి, శ్రీరంగాపురం, బి.రామసాగరం, గుండ్లపల్లి, నరసాపురం, తగ్గపర్తి, హనిమిరెడ్డిపల్లి గ్రామాలలో శనివారం పశుగణన పోస్టర్లు విడుదల చేసి రైతుల నుండి పశుసంపద వివరాలు సేకరించారు. పశు సంపద, సంపద వివరాలు సేకరించడం ద్వారా ప్రభుత్వానికి వివిధ పథకాల రూపకల్పన సులభం అవుతుందని, పశువైద్యానికి అవసరమైన బడ్జెట్ కేటాయింపు కూడా సులభం అవుతుందని, ప్రజాప్రతినిధులు మరియుటిడిపి పార్టీ నాయకులు పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో పశుగణన పోస్టర్లు ప్రజలు సంచరించే ప్రాంతాల్లో అనగా రచ్చకట్ట, బడి, గుడి, ప్రభుత్వ కార్యాలయాల దగ్గర అంటించాలని తద్వారా సమాచారాన్ని అందరికీ తెలియజేయాలని పశువైద్య సిబ్బందికి మండల పశువైద్యాధికారి డాక్టర్ రమేష్ సూచించారు. నరసాపురం గ్రామంలో కన్వీనర్ ప్రసాద్, తగ్గపర్తి గ్రామంలో రాధాకృష్ణ, వెంకట నాయుడు, శ్రీరంగాపురంలో సర్పంచ్ సాహితీ భర్త మారుతి రెడ్డి, ఎర్రగుడిలో లక్ష్మీనారాయణ ప్రజాప్రతినిధులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఎర్రి స్వామి, మారుతి, చంద్ర, సుధాకర్ నాయక్, హనిమిరెడ్డిపల్లి ఎర్రి స్వామి, విజయ్ కుమార్, ఎర్రగుడి శివ రామకృష్ణ, ప్రతాప్, జయసింహా, పురుషోత్తం, రాజన్న, తుకారం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పాండురంగ స్వామి

# ఆలయ పునర్నిర్మాణానికి టెండర్ ఆమోదం

**- మంత్రి అభ్యర్థనను ఆమోదించి నిధులు విడుదల చేసిన దేవాదాయ శాఖ**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరంలోని పాండురంగ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి టెండర్ ఆమోదించబడింది. పట్టణంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన పాండురంగ స్వామి ఆలయ పునర్నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాల్సిందిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దేవాదాయ శాఖకు లేఖ రాశారు. సంబంధిత శాఖ మంత్రిగారి లేఖకు స్పందిస్తూ టెండర్లను ఆహ్వానించగా అనంతపురం కు చెందిన ప్రభాకర్ రెడ్డి అనే కాంట్రాక్టర్ కు రూ. 1,05,32,880.92 కు ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించిన టెండర్ దక్కింది. దీనికి సంబంధించిన ఉత్తర్వులను దేవాదాయ శాఖ చీఫ్ ఇంజనీర్ విడుదల చేశారు. ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని పాండురంగ స్వామి ఆలయ పునర్నిర్మాణం కోసం మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ చొరవచూపి నిధులు విడుదల చేయించడం పట్ల ధర్మవరం పట్టణ ప్రజలు మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.

# తెదేపా సభ్యత్వంతో రూ.5లక్షలు ప్రమాద బీమా



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని తేదేపా కార్యాలయంలో శనివారం కూటమి నాయకులు సభ్యత్వ నమోదాలు చేయించారు. ఈ సందర్భంగా కన్వీనర్ సిద్ధలింగప్ప మాట్లాడుతు గతంలో తేదేపా కార్యకర్తకు ఏదైన జరిగి ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.2లక్షలు వచ్చేదనీ, ఇప్పుడు తేదేపా నాయకులు, సియం చంద్రబాబునాయుడు దానిని రూ.5లక్షలు చేశారని, ప్రతీ తేదేపా కుటుంబం బాగుండాలనే ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. మాజి జెడ్పిటిసి వెంకటరాముడు మాట్లాడుతు తేదేపా కార్యకర్త తన ఇంటిలోని సభ్యులందరితో సభ్యత్వం చేయించాలని, ఏ కార్యకర్తకి కష్టాలు రాకుండ బాగుండాలన్నారు. హిందుపురం పార్లమెంటు తేదేపా కార్యదర్శి నీరు గంటి చంద్రా మాట్లాడుతు ప్రతి ఒక్కరు తమ మొబైల్ ఫోనులోనే తేదేపా సభ్యత్వం నమోదు చేసుకోవచ్చని, దానిని ఎలా చేసుకోవాలో, ఏ విధంగ సభ్యత్వం పొందాలని ఆనంద్, గోపాల్, మహేంద్ర లతో మొబైల్ ఫోన్లలో నమోదు ప్రక్రియ చేసి చూపించారు. నేడు మొదలు పెట్టిన ఈ సభ్యత్వం నమోదు గ్రామ స్థాయి నుండి ప్రతి ఇంటికి వెళ్ళి చేసేలా ప్రణాలిక సిద్ధం చేశామన్నారు. ప్రతి తేదేపా కార్యకర్త ఈ సభ్యత్వం నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డివి ఆంజనేయులు, చల్లాపల్లి రామకృష్ణ, తొగటవీర క్షత్రీయ సంఘం అధ్యక్షులు సిసి హరి, పట్టణ అధ్యక్షులు వడ్డి సూరి, శరత్ చంద్ర, చాకర్లపల్లి శ్రీరాములు, సోమందేపల్లి మండల తేదేపా కార్యదర్శీ సూరి, ఆకుల రమణ, రామిరెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి రిజర్వేషన్ జిల్లా ఉపాధ్యక్షుడి నియామకం



**గుత్తి, మేజర్ న్యూస్ :** మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజాసమితి (ఎంవిఆర్‌పిఎస్) అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడు గా బోయ రమష్ బాబు ను శనివారం నియమించారు. మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజాసమితి రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండ, ప్రధాన కార్యదర్శి లాలుస్వామి, ఉపాధ్యక్షులు టిజి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ కమిటీలో అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడుగా రమేష్ బాబును నియమిస్తు రాష్ట్ర కార్యవర్గ కమిటీ నిర్ణయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ వాల్మీకుల అభివృద్ధి కు గ్రామాల్లో వాల్మీకుల ఐక్యతకు భవిష్యత్తు ఉద్యమాలకు వాల్మీకి బిడ్డలకు అవగాహనా కల్పించేందుకు కృషి చేయలన్నారు.

**వాల్మీకులు అభివృద్ధికి కృషి చేస్తా :** జిల్లా వ్యాప్తంగా వాల్మీకులకు అవగాహనా కల్పించి రాష్ట్ర నాయకుల సహకారంతో వాల్మీకుల అభివృద్ధికి కృషి చేస్తానని మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజాసమితి జిల్లా ఉపాధ్యక్షులు బోయ రమేష్ బాబు అన్నారు. తమపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షులు నియమించి నాకు బాధ్యత ను ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షుడు బోయ పులికొండ, ప్రధాన కార్యదర్శి లాలుస్వామి, ఉపాధ్యక్షులు టి.జి నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు వి.జి.ఆర్ కొండయ్య, గౌరవ సలహాదారులు సురేష్ బాబు, అధికార ప్రతినిధి పవన్ గోపాల్, రాష్ట్ర కార్యవర్గ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ బాధ్యత ను సక్రమంగా నిర్వహిస్తు తమవంతు కృషి చేస్తామన్నారు.

నాయి బ్రాహ్మణ సంఘం

# తరపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు...

-జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు



రామగిరి మేజర్ న్యూస్: దేవాలయాల పాలకమండలి లో నాయి బ్రాహ్మణులను సభ్యులుగా అవకాశం కల్పించడంపై సత్యసాయి జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు హర్షం వ్యక్తం చేసి, ముఖ్య మంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. నాయి బ్రాహ్మణులకు అన్ని దేవాలయాల పాలకమండలిలో సభ్యులుగా అవకాశం కల్పించే విధంగా క్యాబినెట్ మీటింగ్లో తీర్మానం చేయడం శుభ పరిణామం అని ఆయన పేర్కొన్నారు.

# సమాచార హక్కు చట్టం.. ప్రజలకు వజ్రాయుధం



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండలంలోని వెలిచల గ్రామం లోని రైతు సేవ కేంద్రం లో గాండ్లపెంట, ఎన్ పి కుంట మండలాల సంబంధించి అన్ని గ్రామాల రైతుసేవ కేంద్ర సిబ్బంది తో పాటు రైతులకు సంచార హక్కు చట్టంపై కదిరి వ్యవసాయ సహాయ సంచాల కులు సత్యనారాయణ అధ్యక్షతన సమాచార హక్కు చట్టం పై మండల స్థాయి అవగాహన కార్య క్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడిఏ సత్యనారాయణ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పై పూర్తి అవగాహన కల్పిం చారు. వివిధ సెక్షన్ లను వివరించారు.

సెక్షన్ 6, 7(1) ప్రకారం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లోపు అడిగిన సమాచారం పూర్తి స్థాయిలో ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. సెక్షన్ 4(1)(బి ) ప్రకారం కార్యా లయ ఆవరణలో సమాచారం హక్కు బోర్డు ఏర్పాటు చేయాలి. సమాచార అధికారి, సహాయ సంచార అధికారి అపెలెట్ ఆధారిటీల పేర్లు హుదా మొబైల్ నెంబర్ విధిగా ప్రదర్శిం చాలి. సెక్షన్ 7 లో కాల పరిమితిని కూలం కషంగా వివరించడం జరిగింది. సెక్షన్ 8, 9 లలో బహిర్గతం నుండి మినహా యించబడిన సమాచార వర్గాలను వివరించారు. సెక్షన్ 19(1) ప్రకారం పై స్థాయి అధికారులు కు అప్పీల్ చేసుకోవచ్చు. సెక్షన్ 20(1)(2) ప్రకారం సమాచారం పూర్తి స్థాయిలో లేదా సంతృప్తి కలగని సమాచారం ఇవ్వని సందర్భాలలో సంచార జరిమానా, క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి అని సూచించారు. సమాచారం తెలుసు కోవడం ప్రజల హక్కు సమాచార హక్కు చట్టం ప్రకారం కోరిన సమాచారం అందు బాటులో లేకుంటే సంబంధిత శాఖల అధికారులు కు సదరు దరఖాస్తును బద లాయించ వచ్చును. రిజెక్ట్ చేసిన సంద ర్భాలలో కారణాలు తెలపాల్సి ఉంటుంది. కావున కోరిన సమాచారం ఇవ్వా ల్సిన భాద్యత సంభందిత సమాచార అధికారి పై ఉంటుంది. కావున ప్రజలు ఈ సమాచార హక్కు చట్టంపై అవగాహనా పెంచుకుని అవసర మైన సమాచారాన్ని ప్రభుత్వ అధికారులు, సంస్థలు నుండి పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధి కారులు లోకేశ్వర్ రెడ్డి, లక్ష్మీ ప్రియ తో పాటు రైతుసేవ కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సంక్షేమానికి కట్టుబడ్డ పార్టీ తెలుగుదేశం..



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా అండగా నిలు స్తూ పార్టీ విధానాలు లక్ష్యాలను సంక్షేమ పథకాలను నిరంతరం ప్రజలకు తెలియజేస్తూ పార్టీ పటిష్టతకు, అభి వృద్ధికి కృషి చేస్తున్న కార్యకర్తలకు ఎల్లవే ళలా అండగా నిలవ డానికి తెలుగుదేశం పార్టీ అధిక ప్రాధాన్యత ఇస్తుందని మండల పరిధిలోని మల్లేపల్లి పంచాయతీలో శనివారం నిర్వ హించిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ప్రభాకర్ తెలిపారు . పార్టీ ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక అభివృద్ధి పాలనకు స్పందించి పెద్ద ఎత్తున సభ్యత్వం తీసుకుం టున్నారన్నారు. అన్ని రాజకీయ పార్టీలకు కార్యకర్తలే ప్రధాన బలమని అన్నారు, అట్టి కార్యకర్తల సంక్షేమం రక్షణ కోసం పార్టీ పలు పథకాలు చేపట్టిందన్నారు అందులో భాగంగా లక్ష రూపాయలు చెల్లిస్తే శాశ్వత సభ్యత్వం, వంద రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకున్న వారికి 5 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం లభిస్తుం దన్నారు. సభ్యులు మరణించిన మట్టి ఖర్చులకోసం తక్షణ సాయంగా పదివేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కుటుంబ పెద్ద ను కోల్పోయిన వారి పిల్లల చదు వులకు ఉద్యోగాల కోసం ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా సహాయం లభిస్తుందన్నారు. కష్టపడ్డ కార్యకర్తలకు పార్టీలో తగిన ప్రాధాన్యత గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భం గా గ్రామ స్తులు గ్రామంలో నెల కొన్న సమస్యలను వారి దృష్టికి తీయగా వాటి పరిష్కారానికి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి రమేష్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, తుమ్మల సూరి, సూర్య శేఖర రాజు, సిరగారి పల్లి పల్లి రవి, ఐ టీడీపీ రాజు, బాబి, నారా యణస్వామి, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఉద్యోగి ఈశ్వరయ్యను సస్పెండ్ చేయాలి..

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో ఐటిఐ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ఈశ్వరం య్యను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షుడు గణేష్, సోము మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో ప్రభుత్వ ఐటి కళాశాలలో ఫిట్టర్ కోర్స్ బాధ్యత చూస్తున్న ఈశ్వరయ్య కళాశాలలో చదువుతున్న విద్యార్థులు హాజరు శాతం తక్కువ ఉందని డబ్బులు డిమాండ్ చేస్తున్నారని డబ్బులు ఇవ్వలేని విద్యార్థులను మానసికం గా నెత్తికంగా వేధించడమే కాకుండా కళాశాలకు వస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఎల్ఐసి పాలసీలు కట్టాలని ఒత్తిడి చేస్తున్నారని మండిపడ్డారు. మీరు ఎల్ఐసి పాలసీ చేస్తే మంచి మార్కులు వేస్తామని చెబుతూ.. ఎల్ఐసి పాలసీ చేయని విద్యార్థుల ను వేధింపులకీ గురి చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే అధికారులు స్పందించి ఈశ్వరయ్యను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వీరు,సాయి,విజయ్, రాజేష్, స్వామి, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలి : సిపిఎం

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రాళ్ల అనంతపురం శివారు లోని ప్రభుత్వ భూమిలో కొందరు ఎటువంటి హక్కు ఆధారాలు లేకుండా అక్రమంగా దౌర్జన్యంగా పంట సాగు చేస్తు న్నారని, సత్వరమే ఆ ప్రభుత్వ భూమికి రక్షణ కల్పించాలని సిపిఎం నాయకులు మండల డిటి నారాయణస్వామికి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాళ్ల అనంతపురం శివారు లోని మూడు సర్వే నెంబర్లలో గల ప్రభు త్వ భూమిలో నిరుపే దలకు గుడిసెలు వేయడానికి గతంలో సిపిఎం నాయకులు ప్రయత్నించగా స్థానిక నాయకులు అడ్డు పడ్డారని, ఈ విష యాన్ని రెవెన్యూ అధికారులకు తెలియ జేయగా, ఆ సర్వే నెంబర్ లోని భూమిని ఎవరికి పట్టాలు ఇవ్వలేదని అది ప్రభుత్వ భూమిగా అప్పటి అధికారులు తెలియజేయడం జరిగిందన్నారు. నిరు పేదలకు గుడిసెలు వేయడానికి ప్రయ త్నిస్తున్న ప్రభుత్వ భూమిలో కొద్ది రోజుల క్రితం స్థానిక నాయ కులు దౌర్జన్యంగా పంట సాగు ప్రయత్నిస్తున్నారని వాటిని అరికట్టి ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలంటూ వినతిపత్రంలో తెలిపారు. ఈ కార్య క్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, బండాల వెంకటేష్, ఆవాజ్ కమిటీ మండల కార్యదర్శి బాబ్జాన్, నౌషాద్, వెంగముని రామచంద్ర పోతు లయ్య తదితరులు పాల్గొన్నారు.






# కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

## – ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు చెల్లించాలని ప్రభుత్వాన్ని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో ఏఐటీయూసీ నగర సమితి సమావేశం నగర అధ్యక్షులు చిరంజీవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రాజారెడ్డి మాట్లాడుతూ కేంద్రం కార్మిక లేబర్ కోడ్లను రద్దు చేసి కార్మిక చట్టాలు కొనసాగించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వంద వైఖరి విడనాడి విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ కానివ్వకుండా అడ్డుకోవాలన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు సరెండర్ లీవ్స్,డిఏ లు,ఎపి జిఎల్ఐ బాండ్ల బకాయిల విషయంలో గత ప్రభుత్వం చేసిన తప్పులు ఈ ప్రభుత్వం చేయకుండా బకాయిలు విడుదల చేయాలన్నారు.12 పిఆర్సీ కమిటీ వెంటనే వేసి సరైన పిఆర్సీ ని ప్రకటించాలన్నారు.అవుట్సోర్సింగ్ కార్మికుల ఆప్కాస్ రద్దు చేసి పాత పద్ధతిలోనే దళారుల వ్యవస్థ తీసుకొస్తారని ప్రచారం జరుగుతోందని అలా చేయాల్సివస్తే అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఏ.రాజేష్‌గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి వికె కృష్ణుడు,నగర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు,కోశాధికారి శివకృష్ణ, ఉపాధ్యక్షులు అక్బర్ వలి, నాగేంద్రబాబు,వెంకటేష్,నగర సహాయ కార్యదర్శిలు వేణుగోపాల్, నారాయణ,వెంకటేష్ జిల్లా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# గుంతల రోడ్లకు కనీస మరమ్మతులు చేయించని ప్రభుత్వం



**పరిగి మేజర్ న్యూస్ :** రహదారులను అభివృద్ధికి సూచికగా భావిస్తారు. నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ప్రజలు, వాహనదారులకు నరకప్రాయంగా మారాయి. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో గ్రామాలకు వెళ్లే ప్రజలు, వాహనదారులు నానా అవస్థలకు గురవుతున్నారు. శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండలంలోని ఊటుకూరు నుంచి బీచిగానిపల్లి గ్రామాలకు వెళ్లే రహదారులు ధ్వంసమై ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. బీచిగానిపల్లి నుంచి మీదుగా గొల్లపల్లి వరకు వెళ్లే రహదారి ధ్వంసమై ప్రయాణికులకు నరకయాతన చూపిస్తుంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో రోడ్లపై ఉన్న గుంతలలో నీరు నిండడంతో ప్రయాణించాలంటే ప్రజలు జంకుతున్నారు రోడ్లు గుంతలు పడ్డ ఎవరు పట్టించుకోరని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా బాధ ఎవరికి చెప్పుకోలేకపోతున్నామని అన్నారు. లీడర్లు పాలకులు వల్ల తీరు మార్చుకోవటం లేదని మండిపడ్డారు. కేవలం ఓట్లు కావాలని వస్తారు సమస్యలు పరిష్కరించమంటే కనిపించరంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు అలాగే తయారీ అయ్యారని వాపోయారు. వర్షం పడితే రోడ్లు మాకు నరకం చూపిస్తున్నాయని రోడ్లు మరింత అద్వానంగా తయారయ్యాయని ప్రజలు తెలిపారు.దీంతో రోగాలు వస్తున్నాయని వర్షం పడగానే చెరువుల్లా అయితాయి రోడ్లు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు డ్రైనేజ్ వాటర్ గుంతలు ఎక్కడ ఎప్పుడు రోడ్లపై ఏమవుతుందో అర్థం కాదన్నారు. గోతులమయంతో మేము ఇబ్బందులు పడుతున్నమంటూ గ్రామస్తులు వాపోయారు.

# శ్రీ సత్యసాయి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా సి.రామాంజినప్ప



పరిగి మేజర్ న్యూస్ : పరిగి మండలం బీచిగానిపల్లి గ్రామానికి చెందిన సి రామాం జినప్ప శ్రీ సత్యసాయి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా నియామకం అయ్యారు ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ మరియు ఎంప్లాయిమెంట్ అధికారి ఐ శివరంగ ప్రసాద్ కార్యాలయంలో ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కమిటీ సభ్యునిగా నియమించి నందుకు బీసీ సంక్షేమ చేనేత మరియు బౌలి శాఖ మంత్రి సవితమ్మకు జిల్లా కలెక్టర్ మరియు బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు శివరామకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తున్న
# ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ

### టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుండారపు శ్రీధర్ చౌదరి

### అంతర్గంగా గ్రామంలో అట్టాసంగా ప్రారంభమైన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలోని అంతరగంగ గ్రామంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుండారపు శ్రీధర్ చౌదరి ఆధ్వర్యంలో శనివారం చాలా అట్టహసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా శ్రీధర్ చౌదరి మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, నారా చంద్రబాబు నాయుడు, చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ ఆదేశాల మేరకు, కూడేరు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త కష్టపడి 90% సభ్యత్వం నమోదు చేయాలని పిలుపునిచ్చాడు. తెలుగుదేశం సభ్యత్వ రుసుము ఒక్క రూపాయితో ఆరంభమై ఇప్పుడు వంద రూపాయలకు చేరింది అని తెలుగుదేశం సభ్యత్వము తీసుకోవడం సమాజంలో ఒక గౌరవంగా గుర్తింపు గా మారింది అని తెలిపారు. 100 రూపాయల సభ్యత్వ నమోదముతో 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించేలా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం కోసం వచ్చిన విరాళాలను కార్యకర్తల సంక్షేమం కోసం ఇప్పటికే 120 కోట్లు వెచ్చించిన ఘనత ఒక తెలుగుదేశం పార్టీ కి మాత్రమే ఉందని, ముఠా కక్షలకు బలైన తెలుగుదేశం కార్యకర్తల పిల్లలను కేజీ నుంచి పీజీ వరకు ఉచితంగా విద్యను అందించి ఉన్నత విద్యావంతులుగా, ఉద్యోగులుగా తీర్చి దిద్దిన ఘనత ఒక తెలుగుదేశం పార్టీ దేనని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ మురళి, మాజీ ఎంపీపీ బ్రహ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి శివయ్య, క్లస్టర్ ప్రసాద్, మండల సీనియర్ నాయకులు పుట్టా నరేష్, జయప్రకాష్ గౌడ్, బొమ్మయ్య, శ్రీధర్, బాటా వెంకటేష్, ఎంఎం హల్లి రాజు, కూడేరు సర్పంచ్ లలితమ్మ, అంతర్గంగా నాయకులు సత్తెన్న, గుండం ఓబులేసు, బాలన్న, చంద్రన్న విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో
# కోర్టు తీర్పు హర్షణీయం

### వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న



**కూడేరు, మేజర్ న్యూస్ :** కర్ణాటక రాష్ట్రం కొప్పల్ జిల్లా మరకుంబ లో గత ఆగస్టు 28 2014 సంవత్సరంలో దళితులపై అగ్రవర్ణ కులస్తులు దాడి చేయడం జరిగింది. ఆ దాడిలో దళితులు తీవ్ర గాయపడడం జరిగిందని దీనిపై దళితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చెయ్యగా అప్పటి పోలీస్ సిబ్బంది ఈ కేసు పూర్వాపరాలు పరిశీలించి ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి కోర్టుకు పంపించడం, పూర్తిస్థాయిలో విచారణ జరిపించి దళితులపై అగ్రవర్ణ కులస్తులు చేసిన దాడి నిజమేనని కోర్టు తీర్పు 98మందికి జీవిత ఖైదులుగా నిర్ధారణ చేస్తూ శిక్ష విధించడం హర్షించదగ్గ విషయమని పీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కర్ణాటక రాష్ట్రంలో శిక్షలు విధించినట్లుగానే దళితులపై దేశంలో ఎక్కడ దాడి జరిగినా ఇటువంటి శిక్షలు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తే దళితులపై దాడులు జరిగే అవకాశాలు ఉండవని వీటిని తక్షణమే భారత దేశంలోని అన్ని రాష్ట్రాలలో అమలు చేస్తే దళితులపై ఎక్కడ దాడులు జరిగే అవకాశాలు ఉండవని వీటిపైనా దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ కేసులపై దళితులకు ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని ఆయన దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

## ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పునరుద్ధరించాలి

### భారత విద్యార్థి ఫెడరేషన్ డిమాండ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని తక్షణమే పునరుద్ధరించి, విద్యార్థుల ఆకలి చదువులను ఆపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్దార్థ డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్దార్థ విలేకరులతో మాట్లాడారు. ఉదయాన్నే గ్రామీణ ప్రాంతాల నుంచి ఇంటర్ విద్యార్థులు అర ఆకలితో తరగతులకు హాజరవుతున్నట్లు గుర్తు చేశారు. రోజంతా తరగతి గదిలో ఉండే పిల్లలు మధ్యాహ్నం ఆకలి తీర్చుకోవాలంటే ఇంటి నుంచి భోజనం తీసుకొచ్చే పరిస్థితి లేదని వాపోయారు. సాయంత్రం వరకు పాటలు ఆకలి కడుపులతో వినాల్సి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పునరుద్ధరిస్తామని యువ గళం పాదయాత్రలో భాగంగా ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడిచిపోయిందని, ఇంతవరకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడంలో స్పష్టమైన ప్రకటన లేదని తెలిపారు. దీంతో విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రాలకు వచ్చి ఆకలి కడుపులతో చదువుకునే పరిస్థితి నెలకొందని చెప్పారు. తక్షణమే కూటమి ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్ధరించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నట్లు సిద్ధార్థ తెలిపారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యాయాయ ఉపాధ్యాయ (పిడి) పోస్ట్ భర్తీ చెయ్యాలి - ఏఐఎస్ఎఫ్

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యాయాయ ఉపాధ్యాయ (పిడి) పోస్టును భర్తీ చెయ్యాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమితి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ వెంకట్ నాయక్ మాట్లాడుతూ గత 2017-2018 సంవత్సరకాలం నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యాయామ ఉపాధ్యాయ(పిడి) పోస్టు ఖాళీగా ఉన్నది అప్పటి నుంచి ఈరోజు దాకా వ్యాయాయా ఉపాధ్యాయ పోస్టు లేదు కావున ఆర్ఐఓ దృష్టి కి తీసుకువెళ్ళి ఆర్ఐఓ నుంచి పై అధికారుల దృష్టి కి తీసుకొని పోయి విధంగా చెయ్యండి అదే విధంగా ఈరోజులలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చాలా మంది విద్యార్థులు గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కోసమే చాలామంది విద్యార్థులు కళాశాలలో జాయిన్ అవ్వడానికి వస్తారు. కాబట్టి ఒక సారి ఆలోచించి ఖాళీగా ఉన్న లెక్చరర్స్ మరియు వ్యయామ ఉపాధ్యాయ (పిడి) పోస్టును భర్తీ చెయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్గా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు కార్యదర్శి రోహిత్, శివమణి, జూనియర్ కళాశాల సహాయ కార్యదర్శి లక్ష్మణ్, కళాశాల మహిళా సహాయ కార్యదర్శి షబానా సుల్తానా, జున్ను, కళాశాల నాయకులు హరి, రాము, హరిరామ్ నాయక్, ఈశ్వర్, రీహన్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ మెంబర్ గా ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ మెంబర్ గా ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి ఎన్నుకోబడ్డారని తెలిపారు. అనంతరం ఆవులన్న సర్పంచ్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి సమన్వయ కమిటీ మెంబర్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు, నియోజకవర్గ ఎమ్మెల్యే, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు, సోదరుడు పయ్యావుల శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని, ఈ నెల 29వ తేదీ అనంతపురం రెవెన్యూ భవన్ కలెక్టరేట్ నందు కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేయు పథకములకు సంబంధించి 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసమునకు భౌతిక మరియు ఆర్థిక పురోగతిపై అభివృద్ధి సమన్వయ కమిటీ చైర్మన్ అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అధ్యక్షతన సమావేశం ఉంటుంది అని, ఆ సమావేశంలో పాల్గొని మండల అభివృద్ధికి సంబంధించిన పనులను సమావేశంలో తెలిపి మండల అభివృద్ధికి, అభివృద్ధి పనులకు తోడ్పాటు అందిస్తానని సర్పంచ్ రామ్మోహన్ చౌదరి తెలిపారు.



## ధర్నాకు సాగుదారులు తరలిరండి

**కూడేరు, మేజర్ న్యూస్ :** ఈ నెల 28న ఎమ్మార్వో ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం కృష్ణమూర్తి కోరారు. శనివారం కూడేరు లోని సిపిఎం కార్యాలయం లో వారు విలేకరుల తో మాట్లాడుతూ కూడేరు మండలంలోని సర్వే నెంబర్ 535లో సాగు చేసుకున్న లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వాలని ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ ధర్నాకు సాగుదారులందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిదంగా 28-10-2024న సోమవారం సిపిఎం పార్టీ ఆఫీసు నందు సిపిఎం పార్టీ మూడవ మండల మహాసభ నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా జిల్లా కార్యవర్గ సభ్యులు ఓనల్లప్ప హాజరవుతారన్నారు. ఈ మహాసభలలో మండలంలోని రైతులు వ్యవసాయ కార్మికులు కౌలుదార్లు పేదలు వారి యొక్క సమస్యలను చర్చించుకుని కూడేరు మండల అభివృద్ధి కోసం కూడేరు మండలంలోని ఉన్నటువంటి చెరువులన్నిటికీ నీరు ఇవ్వాలని, ఆయకట్టు సాగుదారులకు సాగు భూమి కల్పించాలని మండలంలోని రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని, గత మూడు సంవత్సరాల కాలం నుండి చేసిన కార్యక్రమాలు పైన సమీక్ష చేసుకొని భవిష్యత్కార్యక్రమాలను చేయడం కోసం తీర్మానం చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వెంకటేష్, నాయకులు కరీం, వీరప్ప, సీ మల్లి కార్జున తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల భారాన్ని వెంటనే విరమించుకోవాలి

### విద్యుత్ ఏఈ కార్యాలయం వద్ద సిపిఎం ఆందోళన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అధికారం లోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని, విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గిస్తామని ప్రజలకు హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాలుగు నెలలకే ప్రజలపై భారాన్ని మోపడం సమర్థనీయం కాదని సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్, ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యుత్తు చార్జీల భారాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం స్థానిక ఏఈ విద్యుత్ కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇంధన సర్దుబాటు పేరుతో రాష్ట్ర ప్రజలపై రూ.6.072 కోట్ల భారం వేయడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయంతో ప్రతి యూనిట్ పై రూ.83పైసల అదనపు భారాన్ని ప్రజలు భరించాల్సి ఉందని వాపోయారు. ఇప్పటికే నిత్యవసర ధరలతో పాటు విద్య, వైద్య ఖర్చులతో పేద మధ్యతరగతి కుటుంబాలు నలిగిపోతున్నాయని మండిపడ్డారు. ప్రస్తుతం విద్యుత్ చార్జీల అదనపు భారాన్ని మోపి ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. తమ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. సంబంధిత వినతి పత్రాన్ని విద్యుత్ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సీనప్ప, మురళి, సూర్యనారాయణ, కుమ్మరి వెంకటేశులు, సిద్ధప్ప, నాయక్ పాల్గొన్నారు.

## వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండల కేంద్రంలో వాల్మీకుల ఆహ్వానం మేరకు మహర్షి వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకి వాల్మీకి సోదర, సోదరీమణులు ఘన స్వాగతం పలికారు. శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు, వాల్మీకి సోదరులతో కలసి రామాయణ రచయిత మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను ప్రారంభించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**పామిడి, మేజర్ న్యూస్ :** యువతరం న్యూస్: మండలంలోని సొరకాయలపేట గ్రామానికి చెందిన వరలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతుండడంతో సీఎం రిలీఫ్ ఫం డ్ కింద రూ. 40వేలు మంజూరైనట్లు టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. ఆ చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.



## కార్యకర్తలకు అండగా ఉంటాం :

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. ఇటీవల టీడీపీ విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమార్, టీడీపీ సీనియర్ నాయకులు ఓబుళప్ప శస్త్ర చికిత్స చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఆయన వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యంపై ఆరా తీశారు. అధైర్య పడవద్దని అండగా ఉంటామని భరోసానిచ్చారు.

## పట్టణ పురోభివృద్ధికి కృషి చేస్తాం

పామిడి పట్టణ పురోభివృద్ధికి కృషి చేస్తామని టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మ నూరు ఈశ్వర్ పేర్కొన్నారు. బీసీసీ రోడ్డుకు ఇరువైపులా గల ఆక్రమణల తొలగింపు పనులను ఆయన పరిశీలించారు. పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు.రోడ్డు, డ్రైనేజీల నిర్మాణం, పట్టణ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అలాగే తాగునీరు, వీధి దీపాలు ఏర్పాటుకు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. పట్ట ణాన్ని అభివృద్ధి చేసేందుకు ఒక విజన్ తో ముందుకు వెళ్తామన్నారు. రాబోయే రెండే ళ్లలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టి పట్టణ వాసులకు మెరుగైన సౌకర్యాలు కల్పిం చేందుకు సాయశక్తులా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌ దరి, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్ పీరా, వైస్ ఎంపీపీ కాయల మహేష్, మాజీ కౌన్సిలర్ చెన్నవరం మహబూబ్ బాషా, ముస్లిం మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహహ్మద్ రఫీ, పట్టణ అధ్యక్షులు కొట్టం మాలిక్ బాషా, టీడీపీ పట్టణ అధ్యక్షులు బొమ్మా మోహన్ కృష్ణ, మాజీ ఎంపీటీసీలు జింకల సంజీవకుమార్, నల్లబోతుల శ్రీనివాసులు, జనసేన మండల అధ్యక్షులు ధనుంజయ, ఎన్డీయే కూటమి నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బుడమేరు వారియర్స్ అవార్డు 2024 అందుకున్న ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ సహాయ కార్యదర్శి కే మహేంద్ర..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం నగరానికి చెందిన ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ సహాయ కార్యదర్శి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వాలంటీర్ కే మహేంద్ర ప్రజా వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన బుడమేరు వారియర్స్ అవార్డు 2024 ను ఎస్ వి ఫంక్షన్ హాల్ కోలార్ కేటీ రోడ్ విజయవాడ లో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విజయవాడ నగర మేయర్ రాయల్ భాగ్యలక్ష్మి, విజయవాడ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసులు ,ప్రజా వైద్యశాల చైర్మన్ డాక్టర్ శ్రవణ్ కుమార్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కే .మహేంద్ర ను ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకర రమేష్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి మోహన్ కృష్ణ రాష్ట్రపతి అవార్డు గ్రహీత విశ్రాంతి భరత్ మాస్టర్ అండ్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ బసవయ్య ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సెప్టెంబర్ నెలలో సంభవించిన విజయవాడలోని



వరదలలో అనేక కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. కూడు గుడ్డ లేక నానా కష్టాలు పడ్డారు వారందరికీ బాసటగా ఇండియన్ రెడ్ క్రాస్ అనంతపురం నుండి వాలంటీర్లుగా వెళ్లి సహాయం చేసిన వారిని ప్రజా వైద్యశాల గుర్తించే సన్మానం చేయడం అభినందనీయం అని తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యునిగా గంగులయ్య ఎంపిక



హిందూపురం మేజర్ న్యూస్:- శ్రీ సత్యసాయి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ మెంబర్ గా చెరుకూరి గంగులయ్య ను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఎన్జీవో క్రింద ఎంపిక చేయడం జరిగింది. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ఏడు మందికి నియామకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ (డివిఎంసి కమిటీ చైర్మన్) ఆదేశాల మేరకు శివరంగా ప్రసాద్ సాంఘిక సంక్షేమ శాఖ డిడి శివ రంగ ప్రసాద్ చేతులు మీదుగా నియామక పత్రం శు క్రవారం సాయంత్రం స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా గంగులయ్య మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఇంత పెద్ద గురుతర బాధ్యతలను అప్పగించినందుకు, ఎస్సీ ఎస్టీ నిరుపేద లకు, డ్రాప్ అవుట్ స్కూల్ పిల్లలకు, బాల్యవివాహాలు ,స్మశాన వాటిక కోసం సేవ చేసే అవకాశం కల్పించినందు కు చైర్మన్ కలెక్టర్ కి సాంఘిక సంక్షేమ శాఖ డిడి కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాను. సమస్యల పైన నిరంతరం కృషి చేస్తూ సమస్యలు పరిష్కారానికి నిరంతరం పనిచేస్తామన్నారు.

## పెడపల్లిలో తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని పేడపల్లి గ్రామంలో తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని, మండల కన్వీనర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టమాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పెడబల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో సభ్యత్వ కార్యక్రమంలో పలువురు టిడిపి సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు విజయ్ కుమార్ శ్రీరామ్ నాయక్ . బ్రహ్మయ్య బుగ్గపల్లి నాగరాజు పై పల్లి మురారి. కొట్లపల్లి మాజీ డీలర్ నరసింహులు కోట్ల పల్లి జగన్ కుమార్ బూత్ కన్వీనర్లు. క్లస్టర్ ఇంచార్జిలు నాయకులు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## పండమేరు ఉధృతితో నష్టపోయిన బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

**– ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అకస్మిక వర్షాలతో పండమేరు పై ప్రాంతంలో చెరువు కట్ట తెగి వరద ఉదృతితో ముంపుకు గురై ఇళ్లలోకి నీరు చేసి నష్టపోయిన టివి టవర్ సమీపంలోని కళాకారుల కాలనీలోని బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు డిమాండ్ చేశారు. శనివారం ఆయన పండమేరు వాగు ఉదృతితో కోతకు గురైన కళాకారుల కాలనీలోని ప్రజల ఇళ్లను పరిశీలించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం కుంటిమద్ది ఓబులేసు మాట్లాడుతూ గత 13, 14 సంవత్సరాల నుంచి కళాకారుల కాలనీలో ఎంతో మంది దళితులైన ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన నిరుపేద కుటుంబాలు కొట్టాలేసుకుని కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. అయితే ఇటీవల అధిక వర్షాలతో పండమేరు ఉదృతితో కళాకారుల కాలనీలో ప్రజల ఇళ్లల్లోకి వరద నీరు చేరి నిత్యవసర వస్తువులు, బట్టలు తడిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వరద ముంపుకు గురైన కుటుంబాలకు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. మరోసారి ఇలాంటివి పునరవృతం కాకుండా పండమేరు వంకకు ఇరువైపులా ప్రహారిగోడ నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు




నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని అల్లుగుండు గ్రామ పంచాయతి రాట్నాల పల్లి యందు మండల కన్వినర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటి%శీ%టా కలియు తిరు గుతూ కార్యక్రమంను కొనసాగించారు. గ్రామ ప్రజలు నాయకులు కు ఘనస్వాగతం పలికారు. కన్వినర్ రాజశేఖర్ మాట్లా డుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమం కోసం నిరం తరం కృషి చేస్తున్నా రని, అభివృద్ధి వైపు అడుగులు వేసేలా ప్రణాళికలు రూపొం దించి నిరంతర శ్రామికుడిలా కష్ట పడుతున్నారని, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు గ్యాస్ ఉచిత సిలిండర్ అందజేత, పెంచిన పెన్షన్ అందజేత. , భూ సమస్యల పరిస్కారం, అనేక ఉపాధి కల్పన, రాష్ట్రములో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులుకు ప్రారంభిం చారని, నిరుద్యో గులకు అండగా రాబో యో కొద్దీ రోజుల్లోనే డియస్సి నిర్వహించ బోతున్న ఘనత మన ప్రభుత్వం దన్నారు. కేవలం 100 రూపా యలు తో సభ్యత్వ నమోదు ఆనందా యకం అన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ అశ్వర్త నాయుడు, బోలె రామ్మోహన్. కిరణ్, గుత్తా ప్రసాద్. సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని ఆదుకుంటాం : ఎమ్మెల్యే



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: పుట్టపర్తి మండల పరిధిలోని నిడిమామిడి గ్రామంలో గుండె పోటుతో మృతి చెందిన సాకల రామాంజనేయులు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఆమె శనివారం నీడిమామిడి గ్రామానికి వెళ్లి, రామాంజనేయులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామాంజనేయులు తెలుగుదేశం కార్యకర్తగా ఉంటూ పార్టీకి చేసిన సేవ మరవలేదని, తెలిపారు. రామాంజనేయులు కు భార్య ఇరువురు కుమార్తెలు ఉన్నారు. వారి కుటుంబ సభ్యులు ఓదార్చి అన్ని విధాల తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపి ఆయన మృతికి నివాళులర్పించారు . ఈ సందర్భంగా నిడిమామిడి పంచాయతీ తెలుగుదేశం నాయకులు పార్టీ గ్రామీణ కన్వీనర్ విజయ్ కుమార్ , బుగ్గపల్లి లాయర్ సుభాష్ , నాగరాజు , కోట్లపల్లి పల్లి తెలుగుదేశం నాయకులు మాజీ డీలర్ ఎం నరసింహులు, రామ్మోహన్ కొట్లపల్లి రామాంజనేయులు నాయకులు కార్యకర్తలు కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

# మడకశిర నియోజకవర్గ అభివృద్ధియే ప్రథమ లక్ష్యం

- సీఎం చొరువతో జాతీయ రహదారి మంజూరుకు మోక్షం.
- వాణిజ్య రవాణాకు కేంద్ర బిందువుగా మడకశిర ను తీర్చిదిద్దుతాం
- ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల

**మడకశిర, మేజర్ న్యూస్:** మడకశిర నియోజకవర్గం వర్గాన్ని అభివృద్ధి పథంలో నడపడమే ప్రథమ లక్ష్యం అని స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తెలిపారు.స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,. పింఛను పంపిణీ కార్యక్రమంలో భాగంగా గుండుమలకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు రహదారుల నిర్మాణం పై వినతి పత్రాలను ఆయనకు అందజేశామని, ఈ విషయంపై ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. అందులో భాగంగా మొదటగా కర్ణాటక రాష్ట్రం లోని హిరియురు నుండి మడకశిర మీదుగా పుట్టపర్తి మండలం జగరాజులపల్లి వరకు జాతీయ రహదారి ఏర్పాటు కోసం సీఎం చంద్రబాబు నాయుడు తో చర్చించామని, జాతీయ రహదారి అధికారులు సర్వే చేసి కేంద్రానికి నివేదిక పంపించామన్నారు. అదేవిధంగా త్వరలోనే కేంద్ర మంత్రిని కలిసి జాతీయ రహదారి పనులు ప్రారంభించడానికి తగు చర్యలు త్వరలోనే తీసుకుంటామన్నారు.ఈ జాతీయ రహదారి నియోజకవర్గం లోని అన్ని మండలాలను కలిపేలా రహదారి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ జాతీయ రహదారి ఏర్పాటుతో మడకశిరలో



అనేక పరిశ్రమలు రావడంతో పాటు, ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాల్లోని పెద్ద పెద్ద పట్టణాలకు వాణిజ్య రవాణాకు కేంద్ర బిందువుగా మారుతుందని ఎమ్మెల్యే రాజు తెలిపారు.ఈ రహదారి పుట్టపర్తి మండలం జగరాజపల్లి బైపాస్ నుండి ప్రారంభమై, పెనుకొండ, చేరుకూరు, మురరాయనపల్లి, మడకశిర, జమ్ములబండ, కుమ్మరణాగేపల్లి, అల్లహళ్లి, హలుకూరు, ఆమరపురం మీదుగా కర్ణాటక రాష్ట్రం ధర్మపురం, చిల్లహళ్లి, మస్కల్ బైపాస్ ల నుంచి హిరియూరు వరకు ఏర్పాటు ద్వారా ఇరు రాష్ట్రాల పరస్పర అభివృద్ధికి జాతీయ రహదారి దోహదం చేస్తుందని ఎమ్మెల్యే రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండు మల,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వాల్మీకి జయంతి ఉత్సవాలు

### - హాజరైన మాజీ ఎమ్మెల్సీ గుండుమల

**మడకశిర, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఆమిదాల గొంది పంచాయితీ , రామగిరి గ్రామంలో శనివారం శ్రీ వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలు గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ గుండు మల హాజరైనారు.ఈ కార్యక్రమంలో భాగంగా తొలుతగా గుండమలకు గ్రామ ప్రజలు పూలుజల్లుతూ ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఆయన వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి ఉత్సవాలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,గ్రామ ప్రజలు హాజరయ్యారు.

## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో అంధుల జంటకు

# 25వేల రూపాయల చెక్ అందించిన జిల్లా కలెక్టర్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఈ నెల 24వ తేది గురువారం నాడు సాయి ట్రస్ట్ ఆద్వర్యం లో అంధుల వివాహం తపోవనం లోని చిన్మయ జగదీశ్వర ఆలయం లో ఘనంగా జరిగిన విషయం విదితమే.వివాహం ముగిసిన వెంటనే అక్కడితో తమ భాద్యత ఐపాయిందని అనుకోకుండా సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని వారికి కావలసిన వంట సమానులు, వసతి ఏర్పాటు చేయడం తో పాటు, వారి జీవనాదారం కొరకు కాసియో, స్పీకర్స్, మైక్ సెట్,తదితర సామగ్రిని సమకూర్చి తమ కాళ్ళ మీద తాము నిలబడి ప్రతి రోజు వివిధ కూడలిలో పాటలు పడుకొని జీవనం కొనసాగించే విధంగా నూతన దంపతులు లోకేష్,సునితలకు సహాయం అందించారు. వివాహ వేడుకలలో ముఖ్య అతిదిగా హాజరైన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మి నారాయణ వధువువరులను ఆశీర్వదించి 10వేల రూపాయల నగదు వివాహ కానుకగా అందచేసారు. అదే క్రమంలో సాయి ట్రస్ట్ అద్యక్షుడి విజయసాయి కుమార్ మాతృ మూర్తి రుక్మిణి 5వేల రూపాయలు, మరియు వివాహం కు హాజరైన సాయి ట్రస్ట్ శ్రేయోభిలాషులు, మిత్రులు అందచేసిన పైకాన్ని మొత్తం 25వేల రూపాయలను ఈ దినం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చేతుల



మీదుగా ఆ చెక్ ను వారికి అందచేసారు. జిల్లా కలెక్టర్ నూతన వధూవరులను అభినందిస్తూ అందత్వం జీవితంలో ఎదగడానికి అడ్డు కాకూడదని ఆత్మ విశ్వాసం తో జీవితం లో ముందుకు వెళ్ళాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో సాయి ట్రస్ట్ సభ్యులు రాఘవేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## తాడిపత్రి బాలికల జట్టు విజయం



తాడిపత్రి మేజర్ న్యూస్:అనంత ప్రీమియర్ లీగ్ అండర్- 16 బాలికల క్రికెట్ శనివారం జరిగిన పోటీల్లో తాడిపత్రి అండర్ 16 బాలికల జట్టు గెలుపొందింది. తాడిపత్రి అండర్ 16 జట్టు, ఆత్మకూరు అండర్ 16 జట్టు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో తలపడ్డాయి. మొదట టాస్ గెలిచిన ఆత్మకూరు జట్టు బ్యాటింగ్ ఎంచుకొని 53 పరుగులకు 19.1 ఓవర్లలో అలౌట్ అయింది. అలాగే తాడిపత్రి జట్టులోని మేఘన 4 వికెట్లు , శృతి కీర్తన 4 వికెట్లు జిలాన్ సాధించారు.అనంతరం బ్యాటింగ్ చేసిన తాడిపత్రి బాలికల జట్టు 55 పరుగులు సాధించింది. తాడిపత్రి బాలికల జట్టు 10 వికెట్ల తేడాతో విజయం సాధించింది. గెలుపొందిన తాడిపత్రి జట్టుకు ఏటిఎల్ లలిత, సీనియర్ కోచ్ సాదిక్ వలి, సీనియర్ క్రీడాకారులు, ఆత్మకూర్ కోచ్ రఫీ , పీఈటీలు , మధు , నరసింహ , ఇంద్ర వీణ , వేణు , మల్లికార్జున ,తాడపత్రి క్రికెట్ కోచ్ భార్గవ్ అభినందనలు తెలిపారు.

## మానవుడు ఆరోగ్యాన్ని వ్యక్తిత్వాన్ని కోల్పోరాదు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : మానవుడు డబ్బు కోల్పోయిన పర్వాలేదు కానీ వ్యక్తిత్వాన్ని ఆరోగ్యాన్ని కోల్పోరాదని వాటిని రక్షించుకోవడం కోసం మనిషి సన్మార్గంలో నడచాలని తక్షణ తూర్పు ఆసియా బ్రహ్మకుమారిల డైరెక్టర్ రాజయోగిని బ్రహ్మకుమారిల మీరా ది ది జీ పేర్కొన్నారు.ఆమె శనివారం పుట్టపర్తిలో బ్రహ్మకుమారి విశ్వవిద్యాలయ ఆధ్వర్యంలో నిర్మించిన శివలింగాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీలు ఆమెకుఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగాన్ని చేశారు . మనలో మార్పు వస్తేనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందనీ కావున ప్రజలంతా సత్మార్గంలో బ్రతికే దానికి ప్రయత్నించాలని కోరారు.ప్రకృతిని మనం సేవిస్తేనే అది మనల్ని కాపాడు తుందని అందుకే ప్రకృతిలోని ఏ జీవిని కానీ మొక్కలను గాని వృక్ష సంపదను గాని సంరక్షించుకోవాలని కోరారు. ఇటీవల యువత నిడదోవ పడుతున్నారని వారు సన్మార్గంలో నడుచుకుంటూ, వ్యసనాలు వీడి సన్మార్గం వైపు పయనించాలని పిలుపునిచ్చారు. మానవుడు డబ్బు కోల్పోయిన పరవాలేదు కానీ దానిని తిరిగి సంపాదించవచ్చునని, వ్యక్తిత్వాన్ని ఆరోగ్యాన్ని కోల్పోకూడదనీ మీరా దీదీజీ ఉద్భోత చేశారు.



## జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆధ్వర్యంలో

# పంటల బీమాపై అవగాహన

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** రబీ సీజన్ వరి, వేరుశెనగ, టొమాటో పంటలకు సంబంధించి రబీ, 2024 -25 సంవత్సరానికి రైతులతో పంట బీమా చేయించాలని, వ్యవసాయ అధికారి సుబ్బారావు పేర్కొన్నారు. వరికి డిసెంబర్ నెల ఆఖరి లోపు, వేరుశెనగ, టొమాటోకు డిసెంబరు 15 లోపు నమోదు చేసుకునేలా చేయాలని, జిల్లా లోని సహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, గణాంక శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులకు, రైతు సేవా కేంద్రాల సిబ్బందికి, వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పంటల భీమా పథకం గురించి, ప్రీమియం వివరాలు, కట్టే విధానం, ఇన్సూరెన్స్ అమలు చేసే కంపెనీల గురించి తెలిపారు. లోను తీసుకునే రైతులు బ్యాంకులలో నేరుగా కట్టవచ్చునని,ఇతర రైతులు సచివాలయంలో కానీ, మీ సేవా కేంద్రం ద్వారా, పోస్ట్ ఆఫీసులో, జాతీయ పంటలు భీమా పోర్టల్ ద్వారా కానీ ప్రీమియం చెల్లించవచ్చని తెలిపారు. ఎకరాకు వరి పంటకు రు. 630/-, వేరు సెనగకు రు. 480/-, మరియు టొమాటో కు రు. 1600/- చొప్పున చెల్లించాలనీ తెలిపారు. ఈ రబీ నుంచి 2019 ముందు నాటి పంటల బీమా విధానమే అమలు లో ఉంటు%శీ%దని, ఇందులో భాగంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా ( పి ఎమ్ ఎఫ్ బి వై) మరియు సవరించిన వాతావరణ ఆధారిత భీమా పథకాలపై రైతు సేవా కేంద్రాల సిబ్బంది




రైతులకు అవగాహన కల్పించా లని ఆదేశించారు. సిసిఆర్సి కార్డుదారులు కూడా ఈ పథకం లో చేరవచ్చునని తెలిపారు. పంట రుణాలు తీసుకునే సమయంలో ప్రీమియం డబ్బును బ్యాంకులోమినహాయించు కునేలా రైతులు అంగీకారం తెలుపవచ్చునని, రుణాలు తీసుకోని వాళ్ళు విడిగా కూడా డబ్బును చెల్లించవచ్చునని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు.శనివారం వ్యవసాయ సిబ్బందికి ఆన్లైన్ విధానంలో ఇచ్చిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వై.వి. సుబ్బారావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, జిల్లా ప్రణాళిక శాఖ అధికారి విజయకుమార్, ఇన్సూరెన్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం

**మడకశిర, మేజర్ న్యూస్:** తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం నాయకులు ఘనంగా ప్రారంభించారు. స్థానిక పట్టణంలోని బాలాజీ నగర్‌లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు ,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభ కార్యక్రమాల పట్ల విధి విధివిధానాలను వారు నాయకులకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ, సభ్యత్వ నమోదు కార్యక్రమం నియోజకవర్గం వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు. రాష్ట్ర స్థాయిలో సభ్యత్వ నమోదు లో మడకశిర ను ప్రథమ స్థాయిలో నిలపాలని పార్టీ నాయకులకు వారు దిశా నిర్దేశం చేశారు. గ్రామ స్థాయిలో క్లస్టర్ ఇంచార్జ్, బూత్ ఇన్చార్జి లు కష్టపడి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి, సభ్యత్వ నమోదులను పెంచాలన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా ప్రజలకు పార్టీ సభ్యత్వ నమోదు చేయడం ద్వారా ప్రభుత్వం నుండి అందాల్సిన తక్షణ సహాయ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, తద్వారా నాయకులకు, క్లస్టర్ , బూత్ ఇన్చార్జిలకు పార్టీ ప్రత్యేక గుర్తింపు ఇస్తుందని నాయకులకు వారు భరోసా కల్పించారు. అనం తరం మాజీ ఎమ్మెల్సీ గుండు మల మాట్లాడుతూ, గతంలో తెదేపా పార్టీ



ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్రానికి ఇదేం కర్మ మరియు ఇతర కార్యక్రమాలను దిగ్విజయంగా ముందుకు తీసుకువెళ్ళి, నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో తొలి పది స్థానాల లోపు నిలిపామని, ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కూడా ముందుకు తీసుకువెళ్లి రాష్ట్రస్థాయిలో మడకశిరను ప్రథమ స్థానంలో నిలిపే బాధ్యత ప్రతి పార్టీ నాయకులు, భూత్‌ఇ న్చార్జులు,క్లస్టర్ ఇంచార్జీ లపై ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, టిడిపి నాయకులు, క్లస్టర్ ఇంచార్జీ లు,బూత్ ఇన్చార్జి లు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌ను నమ్మితే నట్టేట ముంచేస్తాడు..

**– సొంత తల్లి ,చెల్లి కంట్లో నీళ్లు తెప్పిస్తున్న జగన్ – ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు**

**– జగన్ వ్యవహారశైలి నచ్చక 11 సీట్లకు పరిమితం చేశారు – జగన్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డ కదిరి ఎమ్మెల్యే కందికుంట**

**కదిరి, మేజర్ న్యూస్:** మాజీ సిఎం వైఎస్ జగన్ పై కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావే శంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడారు. అరెస్టు అయి తారన్న విషయం జగన్ కు స్పష్టంగా తెలుసని, ఇతరులపై నిం దలు వేస్తున్నారని ఎమ్మెల్యే కందికుంట ఆరోపిం చారు. వైయస్ఆర్ సతీమణి, జగన్ అమ్మ విజయమ్మ, ఆయన సోదరి షర్మిల పట్ల వ్యవహరిస్తున్న తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. సొంత తల్లి , చెల్లి కంట్లో నీళ్లు తెప్పిస్తున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ ను నమ్మితే నిండా ముంచేస్తాడని, జగన్ వ్యవహార శైలిని రాష్ట్ర ప్రజలంతా తప్పుపడు తున్నారని పేర్కొ న్నారు. జగన్ అండ్ కోటరి మాట్లాడే మాట లను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కుటుంబ సమస్యను పరిష్కరించలేని వ్యక్తి రాష్ట్రాన్ని



నాయకు డిగా ఎలా పాలిస్తాడని ప్రశ్నించారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశాడని, ఆయన వ్యవహారశైలి నచ్చగా ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశా రని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి బుద్ధి తెచ్చుకొని మాట్లాడాలని హితవు పలికారు. లేనిపక్షంలో మరోసారి వైసీపీని సింగల్ డిజిట్ పరిమితం చేస్తారని హెచ్చరించారు.

# అనుమతులు లేనిదే టపాసులు విక్రయించరాదు

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలో టపాసుల వ్యాపారులు అనుమతులు తీసుకొని విక్రయించాలని, విక్రయించేందుకు లైసెన్సు పొందిన వారితో శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ వేంకటేశులు, కమిషనర్ సంగం శ్రీనివాసులు, అగ్నిమాపక అధికారి జనార్దన్, వన్ టౌన్ సిఐ రాజ గోపాల నాయుడు పాల్గొని క్రాకర్స్ అమ్మేటప్పుడు దిగువ జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. దీపావళి పండుగ రోజున ఎటువంటి ప్రమాధాలు జరుగకుండా సంబంధిత అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, బాణాసంచా దుకాణాల అనుమతులు, భధ్రతా చర్యలు, నిబంధనలు, అంశాలపై సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సహాలతో దీపావళి పండుగ నిర్వహించుకునేలా సంబంధిత శాఖలు మంచి సమన్వయంతో పనిచేయాలి. సుప్రీంకోర్టు, హైకోర్టు, ప్రభుత్వం జారీచేసిన విధి విధానాలకు అనుగుణంగా బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేయాలి, నిబంధనలు పక్కాగా పాటించాలని స్పష్టం చేశారు. ఇండోర్ స్టేడియంలో దుకాణాలు ఏర్పాటుచేసే మైదానంతోపాటు ఇతర ప్రాంతాల్లో ఏర్పాటుచేసే చోటా, రెండు ప్రవేశ మార్గాలు ఉండేలా చూడాలి. దుకాణాల మధ్య 3 మీటర్ల దూరం పాటించేలా చర్యలు తీసుకోవాలి. బాణాసంచా దుకాణాల వద్ద విద్యుత్ తీగెలు షార్ట్ సర్క్యూట్ లేకుండా చర్యలు తీసుకోవడంపాటు దుకాణాల్లో విద్యుత్ సరఫరాకు సంబంధించి విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలి. పాత లైసెన్సులు చూపించి కొనసాగించే అవకాశం ఉన్నందున తాత్కాలిక బాణాసంచా దుకాణాలకు సంబంధించిన అనుమతులను సంబంధిత అధికారులు పరిశీలించాలి. బాణాసంచా వినియోగం, వాటివల్ల సంభవించే ప్రమాదాలపై జిల్లాలోని కళాశాలలు, విద్యాసంస్థల్లో విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించేందకు చర్యలు తీసుకోవాలన్నారు. పండగ ముందు రోజు, పండగ రోజు,



తదుపరి రోజు, కు కలిసి మూడు రోజులకు తాత్కాలిక దుకాణాలకు అనుమతి ఇవ్వాలి. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు రాత్రి సమయంలో బాణసంచా వినియోగం నిషిద్ధమని స్పష్టం చేయాలి. బాణాసంచా కాల్చేటప్పుడు ప్రమాదాలు సంభవించి గాయాలు, ప్రమాదాలకు గురైన వారికి తక్షణ వైద్య సహాయం అందించేందుకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మిగిలిన సంబంధిత వైద్యులను, మందులను అందుబాటులో ఉంచాలి. దుకాణాలు ఏర్పాటుచేసిన చోట అవసరమైన ఫైర్ ఇంజన్లు, అంబులెన్సులను అందుబాటులో ఉంచాలి. లైసెన్సులు లేకుండా మందుగుండు సామాగ్రి తయారుచేసినా, నిల్వచేసినా, విక్రయించినా చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మందుగుండు సామాగ్రి సరఫరాచేసే శివకాశీ తదితర ప్రాంతాల నుంచి ఆన్ లైన్ పార్సిల్స్ వచ్చే అవకాశం ఉంది,దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రమాదాలు నియంత్రించేందుకు అన్ని పార్శిల్ అఫీసును తనిఖీ చేయాలి. బాణాసంచా దుకాణాల వద్ద అనువైన పార్కింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలి అని సూచించారు.



# పేకాట రాయళ్ళు అరెస్ట్ – నగదు స్వాధీనం

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి రూరల్ పోలీసులు 5గురు పేకాట రాయళ్ళు ని శనివారం అరెస్ట్ చేశారు.పోలీసుల వివరాలు మేరకు సీఐ శివ గంగాధర్ రెడ్డి, ఎస్సై ధరణి బాబు తన సిబ్బందితో కలిసి తాడిపత్రి మండల పరిధిలోని నూతన ఆర్టీవో కార్యాలయం వెనుక పేకాట స్థావరంపై దాడులు నిర్వహించినట్లు తెలిపారు. దాడుల్లో భాగంగా 5గురు ని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 44,600 రూపాయలు స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు సీఐ శివ గంగాధర్ రెడ్డి తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఇస్కాన్ సేవకులు చనిపోవడం అత్యంత బాధాకరం

**– మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

**– చిన్న వయసులోనే ఆధ్యాత్మిక సేవలోకి వెళ్లి.. ఇలా మృతి చెందటం చాలా బాధ కలిగించింది**

**– అన్ని విధాల ఆదుకుంటామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా శింగనమల మండల నాయనపల్లి క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇస్కాన్ సేవకులు మృతి చెందడం... తనను తీవ్రంగా కలచివేసిందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే.. పోలీసులు ఇతర అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మృతుల్లో నలుగురు అనంతపురం వాసులు ఉండటంపై ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతులంతా 25 నుంచి 35ఏళ్ల లోపు వారే ఉన్నారని.. వారు చిన్న వయసులోనే ఆధ్యాత్మిక బాటలోకి వెళ్లారని దగ్గుపాటి అన్నారు. తాడిపత్రిలో ఇస్కాన్ నగర సంకీర్తనకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందన్నారు. మృతుల కుటుంబాలను ఆదుకుంటామని.. ప్రభుత్వం తరఫున సాయం అందేలా చూస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలియజేశారు.

# విద్యార్థులు పరిశోధనాత్మకంగా ముందుకెల్లాలి...

**– కేరళ మాజీ డీజీపీ ఎన్.శంకర్ రెడ్డి**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : విద్యార్థులు పరిశోధనాత్మకంగా ముందుకెల్లాలని కేరళ రాష్ట్రం మాజీ డీజీపీ ఎన్.శంకర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో శనివారం నూతన విద్యార్థులకి స్వాగతోత్సవ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బండి రమేష్ బాబు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేరళ మాజీ డీజీపీ ఎన్.శంకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు సాంకేతిక విద్యతోపాటు మానవతా విలువలని అలవర్చుకొని పరిశోధనాత్మకంగా ముందుకు వెళ్లాలని, దానికి సంబంధించిన కొన్ని మెలకువలను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. సాంకేతిక విద్యకై కళాశాలలో ఉన్నటువంటి సదుపాయాలు, వాటిని విద్యార్థులు ఎలా ఉపయోగించుకోవాలి, వారి యొక్క ఉన్నతమైన ఆశయాలను నెరవేర్చుకోవాలంటే అవలంబించాల్సిన పద్ధతులను క్షుణ్ణంగా వివరించి విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. అతిధుల ప్రసంగాల తర్వాత వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్య కళాపాలు చూపరులను చక్కగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ శేఖర్, కళాశాల స్పెషల్ ఆఫీసర్ ప్రొఫెసర్ టి.శ్రీనివాస్ రెడ్డి, డీన్ డాక్టర్ సంతోష్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ దీప్తి జోవర్ధన, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ మనోహర్ రెడ్డి, హెచ్ అండ్ ఎస్ విభాగ అధిపతులు డాక్టర్ టి.లక్ష్మి నరసప్ప, డాక్టర్ కె.కిరణ్ కుమార్ రావు, అధ్యాపకులు డి.ఆనంద్, వహీదా పర్వీన్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# రోడ్లపై మానసిక రోగులు కనిపిస్తే “మనోబంధుకు” సమాచారం ఇవ్వండి

## - అలాంటి వారికి వైద్యం అందించి స్వస్థత చేకూర్చడమే లక్ష్యం

## - మనోబంధు ప్రాంతీయ కో ఆర్డినేటర్ డా.ముచ్చుకోట సురేష్‌బాబు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** మానసిక రుగ్మలతో బాధపడుతూ, మతిస్థిమితం లేకుండా రోడ్డు మీద తిరుగుతున్న వ్యక్తుల జాడ మాకు తెలపాలని మనోబంధు ప్రాంతీయ కో ఆర్డినేటర్ డా. ముచ్చుకోట. సురేష్ బాబు తెలియజేశారు. శనివారం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని మానసిక రోగులు రాయదుర్గం లో ఇద్దరు, ఆత్మకూరు కళ్యాణదుర్గం లో ఒకరు, అనంతపురం లో ఇద్దరు మొత్తం ఆరు మందిని మనోబంధు కమిటి జిల్లా బాధ్యులు యం. శశికళ, బాయినేనినాగేంద్ర ప్రసాద్, పుత్తా శివారెడ్డి, డా. హెచ్ రామచంద్ర తదితరులతో కలసి కడప రిమ్స్ ఆస్పత్రికి తరలించినట్లు సురేష్‌బాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ దేశంలో గ్రామాలు, పట్టణాలు, నగరాలూ అనే తేడా లేకుండా ఎక్కడికి వెళ్లినా ఎంతో మంది వ్యక్తులు మానసిక రుగ్మతతో భాదపడుతూ, ఆదరించేవారు ఎవరూ లేక, వీధుల్లో తిరిగే వారు కనిపిస్తుంటారన్నారు. మురికి నీళ్ల తాగుతూ, చెట్ల నుండి ఆహారాన్ని తింటూ వారు దుర్భర పరిస్థితుల్లో జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి కోసం ప్రభుత్వాలు కానీ, పౌర సమాజం కానీ అవసరమైన స్థాయిలో స్పందించడం లేదన్నారు. ఇలాంటి మనసిక రోగులను సమీకరించి, తగిన వైద్య వసతి సదుపాయాలు కల్పించి, వారి కుటుంబాలతో తిరిగి కలిసేలా



“మనోబంధు” సంస్థ ద్వారా కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. వీధులలో తిరుగుతున్న వారిని ఆసుపత్రులలో చేర్పించేందుకు కృషి చేస్తున్నామని, జిల్లా, మండల స్థాయిల్లో రోడ్లపై తిరుగుతున్న మానసిక రోగులను గుర్తించి, వారిని ఆసుపత్రులలో చేర్పించేందుకు ప్రణాళికలు రుపొందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఎక్కడ మానసిక రోగులను కనిపించిన మనోబంధు సభ్యులు బిఎన్ ప్రసాద్ సెల్ నెం. 9440931839, డా.యం.సురేష్‌బాబు సెల్ నెం. 9989988912 సంప్రదించాలని ఆయన తెలిపారు.

# ఉపాధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన డ్వామా పిడి

## - మూడు మండలాల్లో సుడిగాలి పర్యటన... - పనుల నాణ్యతలో రాజీ పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిక..





**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఉప ముఖ్యమంత్రి, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో ఉపాధి హామీ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. శనివారం డ్వామా పిడి సలీం భాష అనంతపురం జిల్లా పరిధిలోని మూడు మండలాల్లో విస్తృతంగా పర్యటించి, ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నాణ్యతలో రాజీ పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన సిబ్బందిని హెచ్చరించారు. తొలుత ఆత్మకూరు మండల కేంద్రంలో జరుగుతున్న సిసి రోడ్డు పనులను తనిఖీ చేశారు.

ఆరు లక్షల అంచనా తో జరుగుతున్న ఈ పనులు ప్రస్తుతం వాటర్ క్యూరింగ్ దశకు చేరుకున్నాయన్నారు. అదేవిధంగా గుజ్జల రామదాసు ఇంటి నుండి శివయ్య ఇంటి వరకు రూ 10 లక్షల వ్యయంతో ఎర్త్ వర్క్ పూర్తి చేశామని తెలిపారు. అనంతరం పెద్దవడుగూరు మండలం కొండపల్లి గ్రామం నుండి భీమునిపల్లి క్రాస్ వరకు బిటి రోడ్డు పనులను తనిఖీ చేశారు. ప్రస్తుతం ఎర్త్ వర్క్ జరుగుతోందని ఇంజనీరింగ్ అసిస్టెంట్ కు నాణ్యత ప్రమాణాలు పాటించాలని పిడి ఆదేశించారు. అదేవిధంగా పామిడి మండలం పొగరూరు గ్రామపంచాయతీలో వాటర్ ట్యాంక్ నుండి ఓల్డ్ హైవే వరకు, ఓసి కాలనీలో సిసి రోడ్డు తనిఖీ చేశారు. 5 లక్షల పని అంచనా వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు పనులు ప్రస్తుతం వాటర్ క్యూరింగ్ దశకు చేరుకున్నాయని తెలిపారు. అదేవిధంగా తంబాలపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో రూ 5 లక్షల వ్యయంతో చేపట్టిన సి సి రోడ్డు పనులు కూడా వాటర్ క్యూరింగ్ దశకు చేరుకున్నాయని పిడి సలీం భాష తెలిపారు. ఉపాధి పనులపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, అధికారులు సిబ్బంది ఎంతో జాగ్రత్తగా పనులు చేయాలని పిడి సలీం భాష పునరుద్ఘాటించారు.

# తెలుగుదేశంపార్టీ సభ్యత్వంతో భరోసా : టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్

**పామిడి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశంపార్టీ సభ్యత్వంతో కార్యకరల కుటుంబానికి భరోసా లభిస్తుందని టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. పట్టణంలోని బొడ్రాయి వద్ద శనివారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ... ఏ పార్టీ కార్యకర్తల సంక్షేమం గురించి ఆలోచించలేద న్నారు. టీడీపీ మాత్రమే కార్యకర్తలను విస్మరించకుండా వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తోందన్నారు. టీడీపీ సభ్యత్వంతో కార్యకర్తకు ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. ప్రమాదబీమా, విద్య, వైద్యం సదుపాయాలు అందుతాయని వివరించారు. వైస్ ఎంపీపీ కాయల మహేష్ వంద మందికి సభ్యత్వం చేయిస్తానన్నారు. మాజీ ఎంపీటీసీ జింకల సంజీవకుమార్, సొరకాయల పేట టీడీపీ నాయకులు వీరారెడ్డి ఒక్కొక్కరు 50 మందికి సభ్యత్వం చేయిస్తామ న్నారు. పామిడిలోని 14వ వార్డులో వైసీపీ కుటుంబాలకు సైతం ముందుకు వస్తే టీడీపీ సభ్యత్వం ఇప్పిస్తామని మాజీ కౌన్సిలర్ చెన్నవరం మహబూబ్ బాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్ పీరా, వైస్



ఎంపీపీ కాయల మహేష్, మాజీ కౌన్సిలర్ చెన్నవరం మహబూబ్బాషా, ముస్లిం మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహహ్మద్ రఫీ, పట్టణ అధ్యక్షులు కొట్టం మాలిక్ బాషా, టీడీపీ పట్టణ అధ్యక్షులు బొమ్మా మోహన్ కృష్ణ, మాజీ ఎంపీటీసీలు జింకల సంజీవకుమార్, నల్లబోతుల శ్రీనివాసులు, జనసేన మండల అధ్యక్షులు ధనుంజయ, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.



# హామీల అమలుపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలి

## - సీపీఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** ఎన్నికల సమయంలో మేనిఫెస్టొలో ప్రకటించిన సంక్షేమ పథకాల హామీల అమలుపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సీ.జాఫర్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షుడు టి రంగయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ , ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి కేశవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు టిడిపి జనసేన బిజెపి కూటమి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఒకవైపు పేదల సమస్యలు పీడిస్తున్నాయని, మరోవైపు కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై భారం మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసర వస్తువుల ధరలు నియంత్రణలో రాష్ట్ర ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చేయడానికి తప్పు పట్టారు. కేంద్రం ఇచ్చే నిధులు పార్లమెంటు స్థానాల కోసం జనాభా పెంచుకోమని కోరడం హాస్యాస్పదమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పెరుగు సంగప్ప, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు, క్రిమిసంహారక దుకాణాల తనిఖీ



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి మండలం లో ని ఎరువుల, క్రిమి సంహారక మందుల దుకాణాలను శనివారం శ్రీ సత్య సాయి జిల్లా వ్యవ సాయ అధికారి హ సుబ్బారావు తనిఖీ చేశారు. ప్రతి దుకాణం నందు స్టాక్ రిజిస్టర్ లు, లైసెన్స్ లు, అతి ముఖ్యం గా గడ్డి మందు అయిన గ్లైఫోసేట్ నిషేధిత గడ్డి మందు కొరకు తనిఖీ చేయడం జరిగింది. క ఏ దుకాణంలోనూ ఈ మందు ని అమ్మడం లేదని తనిఖీ ల లో వెల్లడయింది. ఈ నిషేధిత గడ్డి మందు ని విక్రయిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగు తుందని దుకాణ యజమానులకు హెచ్చరించారు. ఈ మందుని పొలం లో పిచికారి చేయడం వలన ప్రమాధకరమైన జబ్బులు, కాన్సర్ వంటి అతి ప్రమాద కరమైన జబ్బులు రావడానికి ఆస్కారం ఉందన్నారు. రైతుల నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని ఆదే శించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏడిఏ సత్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు

# దళితులపై సాముహిక దాడిలో న్యాయస్థానం తీర్పుపై హర్షం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : కర్ణాటక రాష్ట్రంలో కొప్పల్ జిల్లా మరకుంబి గ్రామంలో దళితులపై ఆగ్రవర్ణాల సాముహిక దాడులను న్యాయస్థానం సమగ్రంగా పరిశీలించి నేరం రుజువు కావడంతో ఎస్సీఎస్టీ యాక్ట్ పటిష్టంగా అమలు చేసి 98 మందిపై యావజ్జీవ కారాగార శిక్ష విధించడం హర్షనీయమని జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న. పోలా వీరాంజనేయులు పేర్కొన్నారు. శనివారం నగరంలోని జెడ్పి కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసుల్లో బాధితులకు సత్వరం న్యాయం జరగక చాలా మంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. పోలీసు స్టేషన్లలో కొందరు కౌంటర్ కేసులు నమోదు చేస్తున్నారని, న్యాయస్థానాలు జోక్యం చేసుకుని రాష్ట్రంలోనూ, జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసులను సమగ్రంగా విచారించి బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ ఫోరం నాయకులు మీనుగా రామాంజనేయులు,బళ్లారి ఎర్రిస్వామి, దళిత సీనియర్ నాయకులు చార్లెస్, కురుగుంట ఈశ్వరయ్య,ముచ్చుకోట శివ,గంగాధర,దేవరకొండ రమేష్,దేవరకొండ శివ,మహిళా నాయకురాలు ఈశ్వరమ్మ, సుజాత, మహిళలు. తదితరులు పాల్గొన్నారు.



# జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**లేపాక్షి, మేజర్ న్యూస్ :** లేపాక్షి కేంద్రంలోని ఓరియంటల్ జిల్లా పరిషత్ పాఠశాలలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆకుల ఉమేష్ ఆధ్వర్యంలో లేపాక్షి జనసేన నాయకుడు లోకేష్ సహాయ సహకారాలతో ఏర్పాటు చేసిన ఉచిత గుండె వైద్య శిబిరానికి అనూష స్పందన వచ్చింది. శనివారం ఉదయం ఏర్పాటు చేసిన శిబిరంలో పెద్ద ఎత్తున ప్రజలు తమ ఆరోగ్య పరీక్షలను డాక్టర్ల పర్యవేక్షణలో పరీక్షలు చేయించుకున్నారు. వైద్య సిబ్బంది మార్క్ హాస్పిటల్ నుండి వారి సౌజన్యంతో ప్రజలకు సేవలు అందించారు. 160మంది పరీక్షలు చేయించుకోగా 25 మందిని మార్క్ బెంగళూరు హాస్పిటల్‌కు డాక్టర్లు రిఫర్ చేశారు వీరికి ఆరోగ్య శ్రీ కింద వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఈ శిబిరానికి టిడిపి మండల కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, బిజెపి నాయకుడు బద్రి, జనసేన టిడిపి బిజెపి నాయకులు, కార్యకర్తలు శిబిరాన్ని పరిశీలించి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం



నాయకులకు వైద్య సిబ్బందికి జనసేన నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చక్రి, కొల్లగుంట శేఖర్, మల్లికార్జున, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పురంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని హిందూపురం పట్టణంలో ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు టిడిపి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తకు సభ్యత్వ నమోదు అనేది చాలా కీలకమైన అంశం కాబట్టి ఏదైనా అనుకోని సంఘటన జరిగితే ఈ సభ్యత్వం కార్డు ఉంటే తక్షణ సాయం కింద పేదవారికి లబ్ధి చేకూరుతుందని అదే ఏదైనా ప్రమాదం జరిగి వ్యక్తి మరణిస్తే ఐదు లక్షల వరకు ప్రమాద బీమా వర్తిస్తుందని తక్షణ సాయం కింద పదివేలు మట్టి ఖర్చుల కింద అందిస్తారన్నారు. కాబట్టి ఈ సభ్యత్వ నమోదు గురించి ప్రజలలో చైతన్యం కలిగించి ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలాగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు, టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ కమిటీ సభ్యులు, క్లస్టర్ యూనిట్ బూత్ కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఏడుగురు జూదరులు అరెస్ట్

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మరసలపల్లి పంచాయితీ పాలేపల్లి గ్రామ సమీపంలో ఏడు మంది జూదరులు ను అరెస్టు చేసి వారి వద్ద, రూ.5720లు స్వాధీనం చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. ఈ సందర్భంగా ఎస్సై మున్నీర్ అహ్మద్ మాట్లాడుతూ పాలేపల్లి గ్రామ శివారులో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలియడంతో సిబ్బందితో కలిసి చాకచక్యముగా వల పన్ని జూదరులను అరెస్టు చేయడం జరిగినది. మండల వ్యాప్తంగా అసాంఘిక కార్యక్రమాలు జరిగినచో మా దృష్టికి తీసుకురావాలని వారి పేరు గోప్యంగా ఉంచుతామన్నారు.

## చైతన్య మండల మహిళ సమాఖ్య కార్యాలయంలో 21వ వార్షిక మహాసభ



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక చైతన్య మండల మహిళ సమాఖ్య కార్యాలయంలో శనివారం 21వ వార్షిక మహాసభను ఇంచార్జ్ ఏపిఎం సువర్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లీగల్ కోఆర్డినేటర్ విజయ భాస్కర్ రెడ్డి హాజరయ్యారు, ఈ సందర్భంగా మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా వీరాపురం లక్ష్మీ దేవమ్మ, కార్యదర్శి చిలమత్తూరు అంజనమ్మ, కోశాధికారి శెట్టిపల్లి రత్నమ్మ, ఉపాధ్యక్షురాలు కొడికొండ సాహెదాబాను, ఉప కార్యదర్శి కల్లూరు రత్నమ్మ, ను సమావేశంలో ఎన్నుకొన్నారు. ఈ నేపథ్యంలో నాయకులు మాట్లాడుతూ మహిళలు సమాజంలో అభివృద్ధి బాటలో నడవాలనే ఉద్దేశంతో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. మహిళలు వంటింటి కుందేలు కారాదని, వారికోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రంగారెడ్డి, శ్రీదేవి, లక్ష్మీదేవి, జనసేన మండల కన్వీనర్ చిన్న ప్రవీణ్, బాలాజీ, ముద్దన్న, గంగాధర్, బేకరీ గంగాధర్, నందీష్, అశ్వతప్ప, నాగేంద్ర మల్లికార్జున, తదితరులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కోనప్పలపాడు గ్రామాన్ని సందర్శించిన ఉద్యానవన శాఖ అధికారి

యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి కొనుపులపాడు గ్రామమును శనివారం ఉద్యాన వన శాఖ అధికారి ఉమాదేవి సందర్శించారు. నిమ్మ, అరటి తోటలను పరిశీలించారు. నిమ్మలో ఆకు మడత పురుగు నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.5%ఎంఎల్ లేదా ప్రొఫెనో పాస్ 2మి.లి ఒక లీటరు నీటికి వేపనూనె కలిపి పిచికారి చేయాలని రైతులకు తెలిపారు. అరటిలో సిగటుగా ఆకుమచ్చ తెగులు నివారణకు ఏ ఏ రసాయన మందులు ఏ విధంగా వాడాలో వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరికే రామ లక్ష్మమ్మ, రామాంజినేయులు, నరసింహ రెడ్డి, రామకృష్ణ, విహెచ్ఎ రవి కుమార్ పాల్కొన్నారు.





## ప్రతిభ చాటిన విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేత

యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి సాగర్ సిమెంట్స్ ప్రాంగణం నందు శనివారం సాగర్ సిమెంట్స్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు సమ్మిడి వీరారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మెరిట్ స్కాలర్షిప్ 2024, కార్యక్రమాన్ని సాగర్ సిమెంట్ యాజమాన్యం నిర్వహించింది. ఈ సందర్భంగా వక్తలు బి.ప్రభాకర రెడ్డి, పి.రంగారెడ్డి మాట్లాడుతూ వీరారెడ్డి నాయకత్వ లక్షణాలు పునికి పుచ్చుకొని, కాంట్రాక్టరుగా పారిశ్రామిక అభివృద్ధి చెందిన వైనాన్ని గురించి వివరించారు. విద్య మీద ఆసక్తితో, విస్వసనీయత కలిగిన ప్రతి విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేయాలనే మహోన్నత ఆశయంతో, పేద విద్యార్థుల చదువు గురించి ఆలోచించేవారని వారన్నారు. వారి జ్ఞాపకార్థం మండల పరిధిలోని 10ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, పదవ తరగతిలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన పాఠశాలల విద్యార్థులకు వరుసగా రూ.20వేలు, రూ.15వేలు, రూ.10వేలు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. రూ.4లక్షల50వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాగర్ సిమెంట్ అధికారి శ్రీమన్నారాయణ, మండల విద్యాధికారి ధనలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, నాగన్న, మారుతి, డేనియల్, చిన్న పెద్దన్న, నిర్మల విద్యార్థులు, తల్లితండ్రులు, పరిశ్రమ అధికారులు పాల్గొన్నారు.

## అమరవీరుల వారోత్సవాలలో భాగంగా పోలీసు సిబ్బందికి వ్యాస రచన, వక్తృత్వ పోటీలు - ఎస్పీ



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీసు సిబ్బందికి, పోలీస్ కుటుంబాల పిల్లలకు వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో పోలీసుల యొక్క చర్య అనే అంశాలపై, సైబర్ క్రైమ్ నేరాలు నియంత్రణలో యువత పాత్రలి అనే అంశాలపైఈ పోటీలు నిర్వహించారు. వీటిని జిల్లా అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు ఈ వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు పర్యవేక్షించడం జరిగింది. ఈ పోటీలు ప్రభుత్వ ఉపాధ్యాయుల సమక్షంలో నిర్వహించారు. వీటి యొక్క ముఖ్య ఉద్దేశం సిబ్బంది యొక్క ప్రతిభను వెలికి తీసేందుకు ఈ పోటీలు నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో సైబర్ క్రైమ్ నేరాలు జరుగుతున్న వాటిని నియంత్రించేందుకు మరియు నేరాలు జరగకుండా అవగాహన పెంచుకొని ప్రజలకు మంచి సేవలు అందించాలని సదుద్దేశంతో ఈ పోటీలు నిర్వహించడం జరిగిందని అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ విజయ్ కుమార్, ఆర్ఐ వలి, సైబర్ సెల్ సీఐ తిమ్మారెడ్డి, డిసిఆర్‌బి సిఐ శ్రీనివాసులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఫౌండేషన్ సేవలు

యాడికి, మేజర్న న్యూస్ : మండల కేంద్రం ఆసుపత్రి కాలనీలో నివాసముంటున్న మాయకుంట్ల నారాయణ (73) అనారోగ్యంతో శనివారం మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. అంత్యక్రియలు నిర్వహించడానికి కుమారుడు మాయకుంట్ల నరసింహ మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సేవలు కోరాడు. ఫౌండేషన్ సభ్యులు సంస్కృతి సాంప్రదాయం ప్రకారం మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు చందగాని ధ్రువ నారాయణ, జొన్నల వెంకటేశు, సాకారే శంకరప్ప, గాంధీజీ స్కూల్ రామ మోహన్, కావల సుధాకర్ (వెంకటాంపల్లి) పాల్గొన్నారు.

